ప్రజాశక్తి

ఆదివారం 20 ఆగస్టు 2023 8 పేజీలు

గుంటూరు

పల్నాడు

మందగమనంగా క్యూఆర్ కోడ్

హోర్డింగ్‌ల నిర్ధారణపై మీనమేషాలు - కార్పొరేషన్‌కు పెరగని ఆదాయం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరు కార్పొరేషన్‌లో హోర్డింగ్‌ల ఏర్పాటులో పెద్ద ఎత్తున అవినీతి అక్రమాలు జరుగుతున్నాయి. అనధికారిక హోర్డింగ్‌లు యథేశ్చగా కొనసాగుతున్నాయి. ప్రతి హోర్డింగ్‌కు జియో ట్యాగింగ్, క్యూ ఆర్ కోడ్ ఏర్పాటులో గత ఆరునెలలుగా ఈ ప్రక్రియ మందగమనంగా సాగుతోంది.కొంతమంది జియోట్యాగింగ్, క్యూ ఆర్‌కోడ్ వేయడానికి అంగీకరించడం లేదు. ఈ అంశంపై ఇటీవల జరిగిన కౌన్సిల్ సమావేశంలో కార్పొరేటర్ అచ్చారెడ్డి ప్రశ్నకు సిటీప్లానర్ సరైన సమాధానం చెప్పకుండా దాటవేశారు. హోర్డింగ్‌ల ద్వారా కార్పొరేషన్‌కు రావాల్సిన రూ. కోట్ల ఆదాయం సంబంధిత ఏజెన్సీలు, కాంట్రాక్టు సంస్థలు, దిగువ స్థాయి అధికారులు, బడా రాజకీయ నాయకుల జేబుల్లోకి పోతోంది. ఈ వ్యవహారంపై కమిషనర్ చేకూరి కీర్తి గత ఏడాది కాలంగా ఎంతో ప్రయత్నిస్తున్నా రాజకీయ వత్తిడి ముందు ఏమీ చేయలేని పరిస్థితి నెలకొంది.

లక్షలు ఖర్చుచేసి క్యూ ఆర్ కోడ్‌ను ఒక కాంట్రాక్టు సంస్థకు అప్పగించినా ఈ సంస్థ సిబ్బందిని కూడా హోర్డింగ్‌ల నిర్వహాకులు మ్యానేజ్ చేస్తున్నారని ఆరోపణలు వచ్చాయి. ఎంతో కొంత ఇచ్చి కొన్ని హోర్డింగ్‌లను క్యూ ఆర్ కోడ్‌నుంచి మినహాయించేలా చేస్తున్నారని చెబుతున్నారు. గతకొన్ని ఏళ్లుగా హోర్డింగ్‌ల ఏర్పాటు దారుల నుంచి వసూలు చేస్తున్న సొమ్ము పూర్తి స్థాయిలో కార్పొరేషన్ ఖజానాకు జమ కావడంలేదన్న విమర్శలు వున్నాయి. గతంలో గుంటూరు కమిషనర్‌గా పనిచేసిన శ్రీకేష్ లత్కర్ హోర్డింగ్‌ల ద్వారా కార్పొరేషన్‌కు రూ.8 నుంచి రూ.10 కోట్ల ఆదాయం రాబట్టవచ్చునని అంచనా వేశారు. అయితే గత ఐదేళ్లకాలంలో ఎప్పుడూ రూ.2 కోట్లకు నుంచి మూడు కోట్లకు మించి ఆదాయం రాబట్టలేకపోయారు. ప్రధానంగా నగరంలో అధికారికంగా 1400 హోర్డింగ్‌లు ఉండగా వేలాది హోర్డింగ్‌లు అనధికారికంగా కొనసాగుతున్నాయి. నిబంధనల ప్రకారం అన్ని హోర్డింగ్‌లకు రుసుము వసూలు చేస్తే ఇప్పటికప్పుడే కనీసం రూ.ఆరు కోట్ల వరకు ఆదాయం వచ్చే అవకాశం ఉన్నా ఏడాదికి రూ. 3 కోట్లకు మించి వసూలు చేయలేకపోతున్నారు. గత కొంత కాలంగా హోర్డింగ్‌ల ఏర్పాటులో ఆరు బడా సంస్థలే మొత్తం వ్యవస్థను తమ గుప్పిట్లో పెట్టుకుని కార్పొరేషన్‌కు ఆదాయం రాకుండా చేస్తున్నాయని అధికార పార్టీ కార్పొరేటర్లే ఆరోపిస్తున్నారు. నగరంలో ట్రాఫిక్ రద్దీగా ఉండే కూడలి ప్రాంతాల్లో 30 జెంబో హోర్డింగ్స్ ఏర్పాటు చేసి సంబంధిత కంపెనీలు భారీగా పొందుతున్నాయి. కార్పొరేషన్‌కు

2 లో

జిల్లాలో ముగిసిన లోకేష్ పాదయాత్ర

భారీగా శ్రేణులతో తరలివచ్చి వీడ్కోలు పలికిన నేతలు

మంగళగిరిలో 20 వేల ఇళ్లకు శిలాఫలకం

ప్రజాశక్తి-తాడేపల్లి

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ పాదయాత్ర శనివారం సాయంత్రం ప్రకాశం బ్యారేజి వద్ద ముగిసింది. బ్యారేజి మీదుగా ఆయన ఎన్‌టిఆర్ జిల్లా విజయవాడలోకి ప్రవేశించారు. శనివారం ఉదయం ఉండవల్లి లోని అమరావతి కరకట్టపై తన ఇంటి నుంచి లోకేష్ పాదయాత్ర చేపట్టారు. 2500 కిలోమీటర్ల మైలురాయిని చేరుకోవడంతో సీతానగరం వద్ద శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. మంగళగిరి, తాడేపల్లి, దుగ్గిరాల మండలాల నుంచి ఆ పార్టీ శ్రేణులు తరలి వచ్చాయి. కొండవీటి వాగు ఎత్తిపోతల పథకం వద్ద సెల్ఫీ దిగారు. మత్స్యకారులు కృష్ణానదిలో తమ పడవలకు యువగళం జెండాలు కట్టుకుని పాదయాత్ర సాగుతన్నంత సేపు ఆయనకు మద్దతుగా నినాదాలు చేశారు. వారితో సెల్ఫీ దిగారు. పాదయాత్ర ప్రకాశం బ్యారేజీ వద్దకు చేరుకోగానే విజయవాడ నుంచి

2 లో

ధర్నా చేస్తున్న ఉపాధ్యాయులు

బదిలీ ఉపాధ్యాయులకు వేతనాలు చెల్లించాలి

డిఇఒ ఆఫీసు ఎదుట ఫ్యాప్టో ధర్నా

2లో

గుంటూరు, పల్నాడు జిల్లాల్లో...

ప్రశాంతంగా ముగిసిన ఉప ఎన్నికలు

3,4లో

జిజిహెచ్‌లో నకిలీ నర్సు

3లో

ఆర్థోవిభాగంలో గుర్తించిన సూపరింటెండెంట్

గుంటూరులో పీడీ కార్యాలయానికి ర్యాలీగా చేరుకున్న అంగన్‌వాడీలు

5లో

అంగన్వాడీల పనిభారం తగ్గించాలి

పోరుయాత్ర ముగింపులో నాయకులు

ఫర్నీచర్ రంగంలో రాష్ట్రంలో అగ్రగామి సంస్థ

రామచంద్ర బ్రదర్స్ మెగా ఫర్నీచర్ షోరూమ్స్

రాష్ట్రంలో అతి పెద్ద ఫర్నీచర్ షోరూమ్ రామచంద్ర బ్రదర్స్ లో

శ్రావణమాస అద్భుత ఆఫర్

సరికొత్త స్టాకు

లెటెస్ట్ డిజైన్లు

వందలాది మోడల్స్... హోల్‌సేల్ ధరలు...

డబుల్ కాట్స్ * సోఫా సెట్స్ * డైనింగ్ సెట్స్ * ఆఫీస్ ఫర్నీచర్స్ * బీరువాలు * పరుపులు * దివాన్ కాట్స్ * డ్రస్సింగ్ టేబుల్స్ * రివాల్వింగ్ చైర్స్ * నీల్‌కమల్ కుర్చీలు * కంప్యూటర్ టేబుల్స్

అన్ని రకాల ఫర్నీచర్స్‌పై ఫ్లాట్ 25% డిస్కౌంట్

ఈ ఆఫర్ కొద్దిరోజులు మాత్రమే

Authorized Dealer

Kurl-on | duroflex mattresses | Nilkamal | Centuary India ka Sleep Specialist | Peps | Restime MATTRESS | FINESSE FINE MATTRESSES | Sleep Time | BAJAJ FINSERV | EMI FINANCE

బజాజ్ ఫైనాన్స్ EMI సదుపాయం కలదు.

గుంటూరు | విజయవాడ | రాజమండ్రి | కాకినాడ

సమావేశంలో మాట్లాడుతున్న చెంగయ్య

24న చలో విజయవాడ జయప్రదం చేయండి

ప్రజాశక్తి-మంగళగిరి :మున్సిపల్ కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ కార్మికుల ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఈనెల 24వ తేదీన విజయవాడలో జరిగే ధర్నా కార్యక్రమానికి మంగళగిరి ప్రాంతం నుండి పెద్ద సంఖ్యలో కార్మికుల పాల్గొని జయప్రదం చేయాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ కమిటీ కార్యదర్శి ఎస్ ఎస్ చెంగయ్య పిలుపునిచ్చారు. శనివారం రాత్రి స్థానిక సిఐటియు కార్యాలయంలో కమిటీ విస్తృత సమావేశం జరిగింది. ఈ సమావేశానికి అధ్యక్షురాలు వి మంగమ్మ అధ్యక్ష వహించారు. చెంగయ్య ప్రసంగాన్ని కొనసాగిస్తూ సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, కనీస వేతనం రూ. 26,000 అమలు చేయాలని, కార్పొరేషన్ విలీన గ్రామాల్లో కార్మికులకు రూ.21000 వేతనం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ జరిగే ధర్నాలో పెద్ద సంఖ్యలో కార్మికుల పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సిఐటియు రాజధాని కమిటీ అధ్యక్షులు ఎం రవి, యూనియన్ జిల్లా అధ్యక్షులు ఆర్ వేణు, స్థానిక యూనియన్ నాయకులు మంగయ్య పాల్గొన్నారు.

మందగమనంగా క్యూఆర్ కోడ్

(మొదటిపేజీ తరువాయి)

మాత్రం అరకొర ఆదాయం చూపిస్తున్నారు. కూడలి ప్రదేశాల్లో జెంబో హోర్డింగ్స్ ఉండకూడదని నిబంధనలు ఉన్నా ఎవ్వరూ పట్టించుకోవడం లేదు. ఇప్పటికీ కొన్ని ప్రాంతాల్లో కార్పొరేటర్లు, అధికార పార్టీ నాయకులు ఇష్టానుసారంగా హోర్డింగ్‌లు ఏర్పాటు చేస్తూనే ఉన్నారు. దిగువ స్థాయి టౌన్ ప్లానింగ్ అధికారులకు వాటాలుఇచ్చి వీటిని ఉన్నతాధికారుల దృష్టికి వెళ్లకుండా క్యూ ఆర్ కోడ్ నమోదు కాకుండా జాగ్రత్తలు పడుతున్నారు. కొంత మంది కోర్టుకు వెళ్లి స్టే తెచ్చుకొని కొనసాగించుకుంటున్నారు. ప్రైవేటు భవనాలపైన హోర్డింగ్‌లకు స్ట్రక్చరల్ స్టెబిలిటి సర్టిఫికెట్స్ తీసుకోవడంలేదు. ఈ అంశంపై దృష్టిసారించిన కమిషనర్ సచివాలయ సిబ్బంది ద్వారా వీరికి నోటీసులు జారీచేయాలని నిర్ణయించారు.

పార్కును ప్రారంభిస్తున్న మేయర్, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే తదితరులు

నగరంలో పార్కుల అభివృద్ధికి చర్యలు

ప్రజాశక్తి-గుంటూరు

నగరంలో ఆహ్లాదకరమైన వాతావరణం, పచ్చదనం పెంపుదలకు అనేక పార్కులు అభివృద్ధి చేస్తున్నామని నగర మేయర్ కావటి శివనాగ మనోహర్ నాయుడు అన్నారు. శనివారం బ్రాడీపేటలో రూ.25 లక్షలతో అబివృద్ధి చేసి ఫస్ట్ మేయర్స్ పార్కు (శ్రీ టంగుటూరి ప్రకాశం పంతులు నగర పాలక సంస్థ పార్కు)ను మేయర్ ఎమ్మెల్సీ అప్పిరెడ్డి, ఎమ్మెల్యే మదాళి గిరిధర్ కలిసి ప్రారంభించారు. మేయర్ మాట్లాడుతూ సమగ్ర అభివృద్ధి అంటే రోడ్లు, కాల్వల నిర్మాణంతోపాటు, పచ్చదనం పెంపుదలకూడా భాగమని అన్నారు. ఇప్పటికె నగరంలోని అనేక పార్కులను ఆధునిక హంగులతో అభివృద్ధి చేశామని, ముఖ్యంగా ఆధునీకరించిన గాంధీ పార్కును త్వరలోనే ప్రారంభిస్తామన్నారు. అప్పిరెడ్డి మాట్లాడుతూ నగరంలో జిఎంసి ఆధ్వర్యంలో పార్కుల అభివద్ధికి ప్రత్యేక శ్రద్ధ చూపడం అభినందనీయమన్నారు. బ్రాడిపేట పార్కును తక్కువ సమయంలోనే అభివృద్ధి చేశారన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ స్థానికంగా వివిధ కాలనీల్లో ఉన్న పార్కులను అభివద్ధి చేయటానికి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక సిద్దం చేశామన్నారు. తొలుత శిలా పలకాన్ని ఆవిష్కరించి, పార్క్ ప్రధాన ద్వారాన్ని, ఓపెన్ జిమ్‌ను రిబ్బన్ కట్ చేసి ప్రారంబించి మేయర్, ఎమ్మెల్యే, ఎమ్మెల్యే ఓపెన్ జిమ్‌లో వ్యాయామం చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు ఈచంపాటి వెంకటకష్ణ, బూసి రాజలత, సాదు ఉమామహేశ్వరిరాజేష్, ఈఈ సుందర రామిరెడ్డి, డిఈఈ రఫిక్, ఎడిహెచ్ రామారావు పాల్గొన్నారు.

జిల్లాలో ముగిసిన లోకేష్ పాదయాత్ర

(మొదటిపేజీ తరువాయి)

వచ్చిన ఆ పార్టీ శ్రేణులు కలవడంతో బ్యారేజీ జనసంద్రంగా మారింది. విజయవాడ వరకు పాదయాత్రలో జిల్లా శ్రేణులు, నాయకులు కూడా పాల్గొన్నాయి. సీతానగరం వద్ద మత్స్యకారులు భారీ గజమాలను ఏర్పాటు చేశారు. లోకేష్ వెంట వివిధ సాంస్కృతిక బృందాలు తమ కళారూపాలతో అలరించారు. ఈ సందర్భంగా ఉండవల్లి సెంటర్, ప్రకాశం బ్యారేజీ వద్ద భారీ ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. మాజీ మంత్రులు కన్నా లక్ష్మీనారాయణ, పత్తిపాటిపుల్లారావు, నక్కా ఆనంద్‌బాబు, ఆలపాటి రాజేంద్ర ప్రసాద్, జిల్లా టిడిపి నాయకులు జి.వి.ఆంజనేయులు, తెనాలి శ్రావణ్‌కుమార్, యరపతినేని శ్రీనివాసరావు, జూలకంటి బ్రహ్మారెడ్డి, కొమ్మాలపాటి శ్రీధర్, నశీర్ అహ్మద్, కోవెలమూడి రవీంద్ర, డేగల ప్రభాకర్, రావిపాటి సాయికృష్ణ తదితరులు

పాల్గొన్నారు.

ముందుచూపుతో కొండవీటివాగు ఎత్తిపోతల

దార్శనిడుకు చంద్రబాబునాయుడు ముందు చూపునకు నిదర్శనం కొండవీటివాగు ఎత్తిపోతల పథకమని లోకేష్ వ్యాఖ్యానించారు. రాజధాని ప్రాంతంలో కొండవీటి వాగు ముంపు సమస్య శాశ్వత పరిష్కారానికి మాజీముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రూ.222

కోట్లతో ఈ ఎత్తిపోతల పథకాన్ని నిర్మించారని లోకేష్ తెలిపారు. రికార్డు సమయంలో కేవలం 18నెలల్లో పూర్తిచేసి 2018 సెప్టెంబర్ 16న రాష్ట్రప్రజలకు అంకితం చేశారు. ఒకేరోజు ఒక టీఎంసీ నీళ్లువచ్చినా సమర్ధవంతంగా వరదను నివారించే విధంగా ఈ ప్రాజెక్టుకు రూపకల్పన చేశారన్నారు. వైసిపి ప్రభుత్వ హయంలో ప్రధాన ప్రాజెక్టుల గేట్లకు గ్రీజు పెట్టలేక రైతాంగాన్ని వరదల్లో ముంచెత్తుతున్నాడని లోకేష్ ఆరోపించారు.

జిల్లాలో ముగిసిన లోకేష్ పాదయాత్ర

-మాజీ మంత్రి ఆలపాటి సారధ్యంలో తెనాలి నుంచి బైక్ ర్యాలీ

ప్రజాశక్తి - తెనాలి

తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ పాదయాత్ర జిల్లాలో విజయవంతంగా ముగిసిందని, రానున్న ఎన్నికల్లో టిడిపి విజయానికి చిహ్నమని మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ అన్నారు. లోకేష్ పాదయాత్ర

బైక్ ర్యాలీలో ఆలపాటి రాజేంద్రప్రసాద్

జిల్లాలో 16 రోజులు పాటు జరిగిన సంగతి తెలిసిందే. శనివారం మంగళగిరి నుంచి బయలుదేరిన పాదయాత్ర ఎన్టీఆర్ కష్ణా జిల్లాలో ప్రవేశిస్తున్న నేపథ్యంలో మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ సారథ్యంలో తెనాలి నుంచి మంగళగిరి కి భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీని ఆలపాటి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లోకేష్ పాదయాత్రకు విశేష స్పందన లభించిందన్నారు. అడుగడుగునా ప్రజలు బ్రహ్మరథం పట్టారన్నారు. ఎన్నికలలో ఇచ్చే హామీలను సైతం ముందుగానే ప్రకటించి శిలాఫలకం ఆవిష్కరించిన ఘనత లోకేష్ కే దక్కుతుందన్నారు. రానున్న ఎన్నికలలో టిడిపి విజయానికి చిహ్నంగా లోకేష్ పాదయాత్ర స్పందన కనిపిస్తోందన్నారు. నాలుగేళ్ల వైసిపి అరాచక పాలనకు చరమగీతం పాడి, టిడిపిని గెలిపించేందుకు ప్రజలు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. ర్యాలీలో పార్టీ నాయకులు టి హరి ప్రసాద్, మహమ్మద్ ఖుద్దూస్, జె మహేష్, ఈదర వెంకట పూర్ణచంద్, గిరి గణేష్, పొందూరి విజయ్, కె. ఏడుకొండలు, కే శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

పాల్గొన్న కాంట్రాక్టు ఉద్యోగులు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజ్ చేస్తూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీసుకున్న నిర్ణయం కాంట్రాక్టు ఉద్యోగులు, అధ్యాపకుల జీవితాల్లో వెలుగులు నింపిందని

వైయస్సార్ కాంగ్రెస్ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నూనె ఉమామహేశ్వరరెడ్డి తెలిపారు. తద్వారా మేనిఫెస్టోలో ఇచ్చిన హామీని తూచా తప్పకుండా అమలు పర్చిన ఏకైక ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ సరికొత్త చరిత్ర సష్టించారని ఆయన స్పష్టం చేశారు. కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరించిన ముఖ్యమంత్రి వైయస్ జగన్‌కు కతజ్ఞతలు తెలియజేస్తూ ఆజం మాలిక్ ఆధ్వర్యంలో స్థానిక బందావన్ గార్డెన్స్‌లోని ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి క్యాంపు కార్యాలయంలో సీఎం చిత్రపటానికి కాంట్రాక్టు ఉద్యోగులు, పెద్ద సంఖ్యలో యువజనులు పాలాభిషేకం చేశారు. కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయబోమని, సుప్రీం కోర్టు తీర్పు అందుకు అనుమతించదని గతంలో చంద్రబాబు ప్రభుత్వం సాకులు చెప్పిన సంగతిని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీని నెరవేర్చకుండా సుప్రీం కోర్టు తీర్పు పేరుతో కాంట్రాక్టు ఉద్యోగులను మోసం చేసినట్లు మండిపడ్డారు. దానికి పూర్తి భిన్నంగా జగన్ నేతత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీ మేరకు, న్యాయపరమైన, చట్టపరమైన చిక్కులను అధిగమించి, కోర్టు ఆదేశాలను పరిగణలోకి తీసుకుంటూనే క్రమబద్ధీకురణకు అనుకూలంగా నిర్ణయం తీసుకున్నట్లు ఆయన వివరించారు. యువజన విభాగం నేతలు కోటి, రబ్బానీ, ఆళ్ళ కిరణ్, రెడ్డి కోటేశ్వరరావు, జన్నత్, సుధ, వంశీ, సాయి, బాలాజీ, జానీ, మాబు బాషా పాల్గొన్నారు.

లివర్, కిడ్నీ సమస్యలపై అవగాహన సభ

ప్రజాశక్తి-గుంటూరు : అవగాహన సంస్థ ప్రతి ఆదివారం నిర్వహిస్తున్న ఆరోగ్య సభలలో భాగంగా నేడు లివర్, కిడ్నీ సంబంధిత వ్యాధులపై అరండల్‌పేట 15/1, కుబేరా టవర్స్‌లోని సంస్థ కార్యాల యంలో సభ నిర్వహిస్తున్నట్లు సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 గంటలకు జరిగే ఈ సభలో ప్రముఖ యూరాలజిస్ట్ డాక్టర్.వి.వెంకటనాయుడు ప్రధానవక్తగా పాల్గొంటా రన్నారు. కావున ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

మతిస్థిమితం లేని యువతి ఆదృశ్యం

ప్రజాశక్తి- తాడేపల్లి రూరల్

గత మూడు రోజులుగా ఎంటీఎంసీ పరిధిలోని ప్రాతూరు గ్రామానికి చెందిన అనూష అనే యువతి కనిపించక పోవడంతో యువతి తల్లిదండ్రులు శనివారం తాడేపల్లి పోలీసులను ఆశ్రయించారు. యువతికి మతిస్థిమితం సరిగ్గా లేదంటూ తల్లిదండ్రులు పోలీసుల ఎదుట ఆవేదన చెందారు. యువతి అదశ్యంపై తాము ఆందోళన చెందుతున్నట్లు తాడేపల్లి పోలీసులకు తెలిపారు.

బడి మానేసిన పిల్లల్ని బడిలో చేర్పించాలి

- కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి

ప్రజాశక్తి-గుంటూరు : జిల్లాలో బడి మానేసిన పిల్లలను గుర్తించి, తిరిగి పాఠశాలల్లో చేర్పించే విధంగా ప్రధానోపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులు సమిష్టిగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ యం.వేణుగోపాల్‌రెడ్డి ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి పాఠశాలలో గ్రాస్ ఎన్‌రోల్‌మెంట్ రేషియో(జిఇఆర్), మధ్యాహ్న భోజన పథకం, నాడు-నేడు పనుల పురోగతిపై ప్రధానోపాధ్యాయులతో సమీక్ష నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాలలో జిఈఆర్ నూరుశాతం ఉండేలా పర్యవేక్షించాలని, ఉన్నత పాఠశాలల్లోని విద్యార్థుల్లో ఎక్కువ మంది రక్తహీనతతో ఉన్నట్లు వైద్యఆరోగ్యశాఖ నిర్వహిస్తున్న పరీక్షల్లో గుర్తించారన్నారు. పాఠశాలల్లో ప్రతిరోజూ మధ్యాహ్నం అందించే జగనన్న గోరుముద్ద పౌష్టికాహారం పాఠశాలలోని విద్యార్థులందరూ తీసుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలకు వచ్చే వారు ఎక్కువగా నిరుపేద కుటుంబాలకు చెందిన పిల్లలు ఉంటారని, వీరికి ప్రతిరోజూ ఒక మెనూతో పౌష్టికాహారం అందించటంతోపాటు, రాగిజావ, చిక్కీలు అందిస్తున్నామన్నారు. మధ్యాహ్నభోజనం

నిర్దేశించిన మెనూప్రకారం రుచికరంగా తయారు చేసేలా, ప్రతి ఒక్క విద్యార్థి పాఠశాలలోనే భోజనం చేసేలా ప్రధానోపాధ్యాయులు, ఎంఇఒలు నిరంతరం బాధ్యతతో పర్యవేక్షించాలన్నారు. రక్తహీనత ఉన్న విద్యార్థులు భోజనం తర్వాత ఐరన్, ఫోలిక్ యాసిడ్ మాత్రలు తీసుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. పాఠశాలలో పంపిణీ చేయగా, మిగిలిన విద్యాకానుక కిట్లు మండల స్టాక్ పాయింట్లకు పంపించాలన్నారు. అక్కడి నుండి జిల్లా స్టాక్ పాయింట్‌లకు చేర్చేలా ఎంఇఒలు చర్యలు తీసుకోవాలన్నారు. పాఠశాలలో నాడు-నేడు ద్వారా మంజూరు చేసిన విద్యుత్, మంచినీటి సౌకర్యం, మరుగుదొడ్లు, కిచెన్‌షెడ్లు, అదనపు తరగతి గదుల నిర్మాణం, పెండింగ్ పనులు వెంటనే పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో డిఇఒ పి.శైలజ, సమగ్ర శిక్ష ఏపీసీ జి.విజయలక్ష్మి, డిప్యూటీ డిసిఒలు వెంకటేశ్వరరావు, నిర్మలాదేవి, సమగ్ర శిక్ష ఈఈ నాగజ్యోతి, ఏఒ శ్రీనివాసరావు, ఎంఈఒలు, హెచ్‌ఎంలు పాల్గొన్నారు.

బదిలీ ఉపాధ్యాయులకు వేతనాలు చెల్లించాలి

- డిఇఒ ఆఫీసు ఎదుట ఫ్యాప్టో ధర్నా

ప్రజాశక్తి-గుంటూరు :బదిలీలు, పదోన్నతులు పొందిన ఉపాధ్యాయులకు తక్షణమే వేతనాలు చెల్లించాలని, బోధనేతర విధుల ఒత్తిడి తగ్గించాలని, అసంబద్ధమైన ఉపాధ్యాయుల సర్దుబాటు ప్రక్రియ నిలిపివేయాలని ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య (ఫ్యాప్టో) ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఫ్యాప్టో జిల్లా చైర్మన్ యం.కళాధర్ మాట్లాడుతూ విద్యారంగంలో అశాస్త్రీయమైన, అసంబద్ధమైన విధానాల వల్ల ఉపాధ్యాయులు మానసికంగా ఒత్తిడి ఎదుర్కొంటున్నారన్నారు. బదిలీ అయిన ఉపాధ్యాయులకు రెండు నెలలుగా వేతనాలు అందలేదన్నారు. గత పిఆర్‌సిని బలవంతంగా అమలు చేసే సందర్భంగాలో ఒక్క రోజులో బిల్లులు లేకుండానే జీతాలు చెల్లించిన ప్రభుత్వం రెండు నెలలుగా ప్రమోషన్లు, బదిలీలు అయిన టీచర్లకు జీతాలు చెల్లించకపోవటం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శమన్నారు. అవసరాన్ని మించి సర్దుబాటు పేరుతో ఉపాధ్యాయులను కదిలించటం విరమించుకోవాలని, ప్రభుత్వ విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తున్న జిఒ 117ను రద్దు చేయాలని, తనిఖీల పేరుతో ఉపాధ్యాయులను సస్పెండ్ చేయటం మానుకోవాలని ఫ్యాప్టో నాయకులు డి.పెదబాబు, కె.బసవలింగారావు, జి.వేళాంగిణిరాజు డిమాండ్ చేశారు.

ఉపఎన్నికల్లో విజయం సాధించిన టిడిపి అభ్యర్థులు

బుర్రిపాలెం సర్పంచ్‌గా విజయలక్ష్మి

ఎన్నికల అధికారి నుండి ధ్రువపత్రం అందుకుంటున్న పరుచూరి విజయలక్ష్మి

ప్రజాశక్తి-తెనాలిరూరల్

తెనాలి గ్రామీణ ప్రాంతం బుర్రిపాలెంలో సర్పంచ్ పదవికి జరిగిన ఉపఎన్నికల్లో టిడిపి బలపర్చిన అభ్యర్థి పరుచూరి విజయలక్ష్మి (కత్తెర గుర్తు) 1526 ఓట్లతో ఘన విజయం సాధించారు. మరోప్రక్క హాఫ్ పేట వార్డు మెంబర్‌కు జరిగిన ఎన్నికల్లో 7వ వార్డు అభ్యర్థి వల్లూరు శివానందం (టిడిపి) కోటిపల్లి నరసింహరావు (వైసీపీ)అభ్యర్థి పై 26 ఓట్ల తేడాతో విజయం సాధించారు. హాఫ్ పేటలో మొత్తం 152 ఓట్లకు గాను 130 ఓట్లు నమోదయ్యాయి. శివానందం కు 78 ఓట్లు పోలవ్వగా, ప్రత్యర్థి కోటిపల్లి నరసింహారావుకు 52 ఓట్లు పొలయ్యాయి. శనివారం ఉదయం ఏడు గంటలు నుంచే ప్రారంభమైన ఎన్నికల సరళిని సబ్ కలెక్టర్ గీతాంజలి శర్మ పరిశీలించారు. మధ్యాహ్నం రెండు గంటలు నుంచి ప్రారంభం కావాల్సిన కౌంటింగ్ ప్రక్రియ మందకొడిగా కొనసాగింది. ప్రశాంత వాతావరణంలో ఓటర్లు తమ ఓట్లను వినియోగించుకున్నారు. మొత్తం 12 వార్డుల్లో 2738 ఓట్లకు గాను 2145 ఓట్లు పోలయ్యాయి. పరుచూరి విజయలక్ష్మి కు 1787 ఓట్లు పోలవ్వగా, చందు శ్రీనివాసరావు (మంచంగుర్తు)14, శాఖమురి చలపతిరావు (ఉంగరంగుర్తు)4, శాఖమురి రవీంద్రబాబు (బుట్ట గుర్తు) 261, శాఖమురి వేణుగోపాలరావు(వంకాయ గుర్తు)29, నోటా 29, చెల్లని ఓట్లు 21 ఓట్లు నమోదయ్యినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎం ఏడుకొండలు వెల్లడించారు. విజయం సాధించిన పరుచూరి విజయలక్ష్మి ని నూతన సర్పంచ్‌గా ప్రకటిస్తూ ఎన్నికల అధికారి ధ్రువపత్రం అందజేశారు. అనంతరం విజయలక్ష్మి మాట్లాడుతూ గ్రామ సర్పంచ్ గా గెలిపించిన బుర్రిపాలెం ప్రజలకు కృతజ్ఞత తెలిపారు. గ్రామాభివృద్ధికి తనవంతు కృషి అందిస్తామన్నారు.

ప్రజాశక్తి - చేబ్రోలు

మండల పరిధిలో శనివారం జరిగిన ఉప ఎన్నికల్లో వార్డ్ మెంబర్లుగా గెలిచిన కఠివరపు మీనా,గుంటూరు శివకుమార్. చేబ్రోలు మండ లంలోని గుండవరం మరియు తోట్లపాలెం గ్రామాల్లో వార్డు మెంబర్లకు ఎన్నికలు జరిగాయి.తోట్లపాలెం ఒకటో వార్డు స్థానానికి కఠివరపు మీనా 42 ఓట్లు సాధించి ప్రత్యర్థి గుంజి శివ పార్వతి పై 9 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు.వార్డులో మొత్తం ఓట్లు 91 ఓట్లు ఉండగా 75 ఓట్లు పోలయ్యాయి అని ఆర్ ఓ ఎం లక్ష్మీనారాయణ తెలిపారు.గుండవరం మూడో వార్డు స్థానానికి గుంటూరు శివకుమార్ 87 ఓట్లు సాధించి ప్రత్యర్థి గుంటూరు బాజీ పై15 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. వార్డులో మొత్తం 179 ఓట్లు ఉండగా 159 ఓట్లు పోలయ్యాయి అని ఆర్వో వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ ఎన్నికల్లో మండలంలోని శలపాడు ఒకటో వార్డు మెంబరుగా మొగిలి పాలెం రాంబాబు ఏకగ్రీవంగా ఎంపికయ్యారని తెలిపారు.

ధ్రువపత్రం అందుకుంటున్న కఠివరపు మీనా

జిజిహెచ్‌లో నకిలీ నర్సు

ఆర్థోవిభాగంలో గుర్తించిన సూపరింటెండెంట్

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

ప్రభుత్వ ఆసుపత్రి ఎముకలు, కీళ్ళ విభాగం లో డ్రస్సింగ్ చేస్తున్న నకిలీ ఉద్యోగి ని సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్ రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. శనివారం సూపరింటెండెంట్ ఆకస్మిక తనిఖీ ల్లో భాగం గా నకిలీ ఉద్యోగిని కనుగొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియా తో మాట్లాడుతూ ఎముకలు కీళ్ళ విభాగం లో నకిలీ ఉద్యోగులు తిరుగుతున్నారని ఫిర్యాదులు వచ్చాయని స్వయంగా పరిశీలించగా కాంతమ్మ అనే మహిళా గత నాలుగేళ్ల నుంచి నకిలీ ఉద్యోగి గా చేలామని అవుతుందన్నారు. ఒక చిన్నారికి డ్రెస్సింగ్ చేస్తున్న సమయం లో ఆమె ను ప్రశ్నించడం తో అసలు విషయం బయట పడిందన్నారు. ఆమె ను అక్కడ నుంచి పంపివేసినట్లు ఆయన చెప్పారు. ఇలాంటి వ్యక్తుల వల్ల ఆసుపత్రి కి చెడ్డ పేరు వస్తోందన్నారు రోగుల నుంచి రోజుకు 500 రూపాయలు చొప్పున వసూలు చేస్తున్నారని తెలిసిందన్నారు.. ఆసుపత్రి లో మంచి పేరున్న వైద్యులు ఉన్నారు. సిబ్బంది పని చేస్తున్నారు. అయినా కొంతమంది నిర్వాకం వల్ల ఆసుపత్రి ని లంచాల మహల్ గా మారుస్తున్నారని ఆయన మండి పడ్డారు. భవిష్యత్ లో ఇలాంటి ఘటనలు పునరావతం అయితే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. సూపరింటెండెంట్ వెంట డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాస ప్రసాద్, సివిల్ సర్జన్ ఆర్ యం ఒ డాక్టర్ సతీష్ కుమార్, నర్సింగ్ సూపరింటెండెంట్ ఆశా సజని ఉన్నారు.

సిఐ అతి ప్రవర్తన

ఎన్నికల అధికారులను బయటకు పంపిన వైనం

గొట్టిపాడు 2వ వార్డు టిడిపి కైవసం

ప్రజాశక్తి-ప్రత్తిపాడు : పత్తిపాడు మండలం గొట్టిపాడు రెండో వార్డు ఉప ఎన్నిక శనివారం ప్రశాంతంగా జరిగింది. అయితే ఓట్లల లెక్కింపు సమయంలో నల్లపాడు సిఐ శ్రీనివాసరావు అతిగా వ్యవహరించి ఎన్నికల అధికారులు, సిబ్బందిని సైతం బయటకు పంపిన ఘటన గొట్టిపాడు గ్రామంలో చోటుచేసుకుంది. గొట్టిపాడులో రెండో వార్డుకు సంబంధించి మొత్తం 344 ఓటర్లు ఉండగా మొత్తం 268 పోలయ్యాయి. శనివారం మధ్యాహ్నం ఒంటిగంట వరకు జరిగిన పోలింగ్ అనంతరం సిబ్బంది లెక్కింపుచేపట్టారు. కౌంటింగ్ ప్రక్రియ మొదలు కాగానే సి ఐ శ్రీనివాస రావు ఎంపిడివో రమ్య, ఇతర అధికారులు సి హెచ్ రమాదేవి,డి లీల రాణి, ఈఒఅర్డి మోషే ని మీరు కూడ బయటకు వెళ్ళాలని హుకుం జరిచేశారు. వెంటనే వీరు బయటకు వచ్చారు. తరువాత గేటు వేశారు. ఎలక్షన్ అధికారులు చేసేది లేక గేటు బయటే నీలబడి మిన్నకుండి పోయారు. సి ఐ మాత్రం కౌంటింగ్ హాలు బయట ఫొన్

గేటు బయట నుంచున్న ఎలక్షన్ అధికారులు

మాట్లాడుకుంటూ ఉన్నారు. కొద్దిసేపటికి వారిని లోనికి పిలిచి గేటు పక్కన కూర్చీలు వేయించారు. ఎన్నికల అధికారులపైనే సిఐ అతిగా వ్యవహరించడంతో ఈ అంశం ఉన్నతా ధికారుల దృష్టికి వెళ్లింది. తరువాత డిఎస్‌పి ఫోన్ చేసి సిఐని వెనక్కి పిలిపించారు. అనం తరం అర్ ఒ శ్రీనివాసరావు గెలుపొందిన టిడిపి బలపర్చిన గుంటుపల్లి ఈశ్వర ప్రసాద్ 169ఓట్లతో గెలుపొందినట్టు ప్రకటించారు. టిడిపి రెబల్ అభ్యర్థికి 91ఓట్లు, బిజెపి అభ్యర్థికి ఆరు ఓట్లు వచ్చినట్టు తెలిపారు. 78 ఓట్ల ఆధిక్యతతో గుంటుపల్లి ఈశ్వర ప్రసాద్ గెలుపొందినట్లు అధికారులు వెల్లడించారు.

ధ్రువ పత్రం తీసుకుంటున్న గుంటుపల్లి ఈశ్వర ప్రసాద్

CHANGE OF NAME

Shaik Subhani s/o shaik Mohammad khasim born on 05/04/1963 residing at 2-28 velavarthipadu medikonduru mandal Guntur district have changed my name to Shaik karusala Subhani vide affidavit dated 19-08-2022 at Guntur.

CHANGE OF NAME & DOB

I, **No. 15322079Y, Rank HAV,** Name : **SRIKANTH CHITTINENI**, residing at Nidubrolu-Village, Nidubrolu-TK Ponnuru, Guntur -dist., AP state, pin 522124. My army service records my father's name and date of birth is **RAMAIAH** and date of birth is 1-7-1951 instead of **CHITTINENI RAMAIAH** and date of birth is 1-1-1951 in all is civil documents, Aadhar Card and Ration Card etc. my army service records my mother's name is and date of birth is **PADHAMA** and date of birth is **1-7-1955** instead of **CHITTINENI PADMA** and her date of birth is 1-1-1959 in all civil documents Aadhar Card and ration card etc. My army service records my wife name is **CHADHALAWADA LAVANYA** instead of **CHITTINENI LAVANYA** in her all is civil documents Aadhar Card and PAN card etc. Hence I declare my father & mother and wife as per **CHITTINENI RAMAIAH, CHITTINENI PADMA, CHITTINENI LAVANYA** as per vide affidavit dated 8-8-2023 before the Notary.

ప్రకటన

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్‌జడ్జి కోర్టు : చిలకలూరిపేట.

ఓ.యస్.నెం. 169/2019

బిట్వీన్ :
వడిశం కోటేశ్వరమ్మ, భర్త : సాంబిరెడ్డి, ఎన్.జి.ఓ. కాలనీ, గుంటూరు. ... వాది
మరియు
మానుకొండ వీరారెడ్డి తండ్రి : వెంకిరెడ్డి, వగైరాలు .... ప్రతివాదులు
టు,
యర్రెడ్డి వెంకటరెడ్డి, తండ్రి : నరిసిరెడ్డి, హిందూ, డోర్ నెం. 4-5-80/7, చంద్రమౌళినగర్, 5వ లైను, కొరిటెపాడు, గుంటూరు.

అను మీకు శ్రీ కోర్టువారి ద్వారా పై అడ్రసునకు సమన్లు అనేకసార్లు పంపినను, చేరక తిరిగి వచ్చుచున్నందున ఈ ప్రకటన ద్వారా తెలియజేయడమైనది. పై కేసులో మీకు ఏమైనా అభ్యంతరాలు వున్నచో పై కోర్టువారి ఎదుట ది. 21-8-2023వ తేదీన ఉదయం 10-30 గం.లకు మీరు స్వయంగా గానీ, వకీలు ద్వారా గానీ హాజరై ఆక్షేపణలు తెలుపుకొన గలరు. లేనిచో శ్రీ కోర్టువారు కేసును మీ పరోక్షమున తీర్మానించెదరు.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదా: 21-8-2023

డి.వి.నాగరాజు,
వాది తరపు న్యాయవాది,
చిలకలూరిపేట.

బహిరంగ ప్రకటన

సయ్యద్ ఖాదర్ తండ్రి మాసుంస, మసీదు వద్ద, అంగలకుదురు గ్రామం, తెనాలి మండలం, గుంటూరుజిల్లా అను నేను యావన్మందికి తెలియపర్చునది ఏమనగా

నేను, ఇంకో ఇరువురు కలిసి ముక్కు సుబ్బయ్య గారి కుమారుడు వెంకట సుబ్బారావుగారి వద్ద అంగలకుదురు గ్రామ డి.నెం. 311/20లోని డోర్ నెం. 4-85లో చ॥గ॥ 290లలో వున్న రాతి గోడల పూరింటిని విక్రయ దస్తావేజు ద్వారా విక్రయం పొంది యున్నాము. రిజిష్టరు కాలమందు సదరు ముక్కు వెంకటసుబ్బయ్య గారు లింకు దస్తావేజు అనగా పై తెల్పిన ఆస్తికి తన పేరిట ది. 02-07-1999న కొండూరు ఆంజనేయులు గారి భార్య లక్ష్మీకాంతమ్మ వగైరాల వలన విక్రయం పొంది, తెనాలి సబ్ రిజిస్ట్రారు వారి కార్యాలయంలో దస్తావేజు నెం. 1966/1999 రుగా రిజిష్టర్ కాబడిన ఒరిజినల్ విక్రయ దస్తావేజును నాకు స్వాధీనపరచి యున్నారు.

అయితే ది. 14-08-2023న ఉదయం సుమారు 10 గం॥లకు నేను సదరు మా దస్తావేజును ఫొటోస్టాట్ తీయించు నిమిత్తం ఒక ప్లాస్టిక్ కవర్‌లో వుంచి నా మోటార్ సైకిల్ ప్రక్క హుక్కుకు తగిలించుకొని, మా ఇంటి వద్ద నుండి సెంటర్‌లో గల ఫొటోస్టాట్ షాపు వద్దకు వెళ్ళి చూసుకోగా సదరు కవరు కన్పించలేదు. చుట్టుపక్కల మొత్తం వెతికిననూ ప్రయోజనం కలగలేదు.

కావున సదరు పై తెలిపిన ఒరిజినల్ దస్తావేజు ఎవరికైనా దొరికిన యెడల పై తెలిపిన చిరునామాలో అందజేయుటగానీ, క్రింది పేర్కొనిన ఫోన్ నెంబర్‌కు ఫోన్ కాల్ ద్వారా తెలియపర్చుటగానీ చేయవలసినదిగా ప్రార్థన.

ఇట్లు
సయ్యద్ ఖాదర్, తెనాలి.
సెల్ : 98486 11446

మహారాజశ్రీ నరసరావుపేట అదనపు జూనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో

ఓ.యస్.నెం. 258/2016

బిట్వీన్ :
గోవాడ నాగరాజు ... పిటీషనర్ / 5వ ప్రతివాది
మరియు
తూబాటి శ్రీను ... రెస్పాండెంట్ / వాది

పై నెంబరు దావానందు పిటీషనర్ / 4వ ప్రతివాది తూబాటి సామ్రాజ్యం భర్త సత్యనారాయణ అను ఆమె తనకు రాసిన సెటిల్‌మెంట్ దస్తావేజు ప్రకారం 16-11-2022వ తేదీన దావాలో చూపబడిన షెడ్యూలు ఆస్తి 1వ ఐటమ్‌కు చెందులాగున వ్రాసి యుండుట కారణముగా పిటీషన్ / 4వ ప్రతివాది ఆర్డరు 1 రూస్ 10 ప్రకారం పిటీషన్ దాఖలు చేయగా శ్రీ కోర్టువారు 25-8-2023వ తేదీన ఉదయం 10-00 గం.లకు శ్రీ కోర్టువారి ఎదుట స్వయంగా గానీ, లేదా లాయరుగారి ద్వారా గానీ హాజరై మీ యొక్క అభ్యంతరములు ఏమైనా వున్నయెడల తెలుపవలెను. లేనిచో పరోక్షంగా తీర్మానం చేయబడునని యిందుమూలంగా తెలియజేయడమైనది.

వాయిదాతేది: 25-8-2023

శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం ఆర్డరు వేయబడినది.

కందేపు కృష్ణమూర్తి,
న్యాయవాది, శ్రీకాంప్లెక్స్,
నరసరావుపేట.

మహారాజశ్రీ నరసరావుపేట అదనపు జూనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో

ఓ.యస్.నెం. 204/2018

బిట్వీన్ :
బచ్చు వెంకట కృష్ణమోహన్ ... ప్లెయింటిఫ్
మరియు
కంచర్ల జ్యోతి ... డిఫెండెంట్
టు
4వ ప్రతివాది : కంచర్ల సువర్చల, భర్త వెంకటరావు, పాత ఆంధ్రాబ్యాంకు వీధి, భట్టిప్రోలు మండలం.

పై నెంబరు దావాను తనకు రావలసిన బాకీ నిమిత్తంం ప్రతివాదులు మీదు దాఖలు అందులో కంచర్ల సువర్చల, భర్త వెంకటరావు అను ఆమెను 4వ ప్రతివాదిగా చేర్చమని పిటీషన్ దాఖలు చేయగా శ్రీ కోర్టువారు పలుమార్లు నోటీసులు పంపినను మీరు నోటీసులు తీసుకొని కూడా కాలయాపన చేయుచున్నారని అందుకుగాను ఈ ప్రకటన మీకు తెలియజేయునది ఏమనగా 15-9-2023వ తేదీన ఉదయం 10-30 గం.లకు శ్రీ కోర్టువారి ఎదుట స్వయంగా గానీ, లేదా లాయరుగారి ద్వారా గానీ హాజరై మీ యొక్క అభ్యంతరములు ఏమైనా వున్నయెడల తెలుపవలెను. లేనిచో పరోక్షముగా తీర్మానం చేయబడునని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

వాయిదాతేది: 15-9-2023

శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం ఆర్డరు వేయబడినది.

కందేపు కృష్ణమూర్తి,
న్యాయవాది, శ్రీకాంప్లెక్స్,
నరసరావుపేట.

GURAZALA NAGAR PANCHAYAT

E - Procurement Notice

Tender Notice No. 2023-24/G.F./JA/1, Dt.19-08-2023

1.GGMP, 15th FC, DMF Grants & General Funds No. of Works/Value	07 No / Rs. 56.34 lakhs
2.Bid Document Download Starting Date & Time	19-08-2023 at 10:00 A.M
3.Bid Document Download End Date & Time	02-09-2023 at 03:00 P.M
4.Bid Submission Closing Date & Time	02-09-2023 at 04:00 P.M
5.Commercial Bid Opening Date & Time	02-09-2023 at 04:01 P.M

E-Tender Website : http//tender.apeprocurement.gov.in/
E-Mail ID for clarifications / Communication npgurazala@gmail.com

Sd/-A.M.Srinivasa Rao, Commissioner,
Gurazala Nagar Panchayat: GURAZALA

మహిళా ఫోటో గ్రాఫర్ మహాలక్ష్మీకి జ్ఞాపిక అందజేస్తున్న కలెక్టర్

ఒక్క ఫొటో వంద ప్రశ్నలకు సమాధానం

ప్రపంచ ఫొటోగ్రఫీ ఎగ్జిబిషన్ వేడుకలలో కలెక్టర్ శివశంకర్

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేట పట్టణం ప్రకాష్ నగర్ లో గల భువనచంద్ర టౌన్ హాల్ లో శనివారం ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన ఫొటో ఎగ్జిబిషన్ ను జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటి ప్రారంభించారు. లూయిస్ డాగ్రే చిత్ర పటానికి కలెక్టర్, జిల్లా జాయింట్ కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లు పూలమాల వేసి నివాళులర్పించారు. గుంటూరు జిల్లా కు చెందిన ప్రముఖ నేచర్ ఫొటోగ్రాఫర్ టి.ఎన్. వరప్రసాద్, మాస్టర్ హర్షిల్ కిరణ్ అనే 11 ఏళ్ల విద్యార్థి తీసిన ఫొటోలు,ఉమ్మడి ఆంధ్ర రాష్ట్ర మహిళా ఫొటోగ్రాఫర్ మహాలక్ష్మీ, ఫొటోగ్రాఫర్ రఘు తదితరులు తీసిన ఛాయాచిత్రాల ఎగ్జిబిషన్‌ను అధికారులు తిలకించారు.

విజయవాడలో జరిగిన కార్యక్రమంలో ప్రశంసాపత్రం అందుకుంటున్న సుబ్బారావు

కేసానపల్లి సుబ్బారావుకు పురస్కారం

ప్రజాశక్తి-వినుకొండ

ఫొటోగ్రఫీ అకాడమీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో జరిగిన ఫొటోగ్రఫీ వేడుకలలో అంతర్జాతీయ స్థాయిలో నిర్వహించిన ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఫొటోగ్రఫీ పురస్కారానికి వినుకొండకు చెందిన కేసానపల్లి సుబ్బారావు అర్హత సాధించారు. ఈ పురస్కారాన్ని డిసెంబర్ 1 వ తేదీన న్యూఢిల్లీలో ఆయనకు ప్రదానం చేయనున్నారు. విజయవాడలో జరిగిన ఫొటోగ్రఫీ దినోత్సవ వేడుకల్లో డాక్టర్ జి.వి రావు, మాజీ ఉపసభాపతి మండలి బుద్ధ ప్రసాద్, మాజీ ఎంపి గోకరాజు గంగరాజుల చేతుల మీదుగా ప్రశంసపత్రాన్ని సుబ్బారావుకు అందజేశారు. సుబ్బారావును ఫొటో కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఫౌండేషన్ చైర్మన్ తమ్మ శ్రీని వాసరెడ్డి, ఎపిపిసి ఫౌండర్ గుత్తా సునీల్ తదితరులు అభి నందించారు.

కెఎల్ యులో ఫొటోగ్రఫీ దినోత్సవం

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్

కెఎల్ డీమ్డ్ యూని వర్సిటీలోని లలిత కళల విభాగం అధ్వర్యంలో ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఒక రోజు కార్యశాలను ఏర్పాటు చేసినట్లు లలిత కళల విభాగాధిపతి సుభాష్ యలవర్తి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే రోజుల్లో సవాలుతో కూడిన వాతావరణంలో వైల్డ్ లైఫ్ ఫొటోగ్రఫీ నైపుణ్యాలను అభ్యసించే అవకాశం ఉంటుందన్నారు. ఫొటో గ్రఫీకి రానున్న రోజుల్లో మంచి అవకాశాలు ఉంటాయన్నారు. ప్రముఖ వైల్డ్ లైఫ్ ఫొటోగ్రాఫర్లు డాక్టర్ యోగేష్ బాబు తుంగా, ప్రశాంత్ లు ఆన్ లైన్ ద్వారా ఫొటోగ్రఫీలోని ప్రధాన అంశాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వర్శిటీ వైస్ చాన్సలర్ డాక్టర్ జి.పార్ధసారధివర్మ, ప్రో వైస్ చాన్సలర్లు డాక్టర్ ఎవిఎస్ ప్రసాద్, డాక్టర్ ఎన్.వెంకట్ రామ్, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు, ఎంహెచ్ఎస్ డీన్ డాక్టర్ ఎం.కిషోర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా పంచాయతి ఉపఎన్నికలు

- రొంపిచర్ల, పెదకూరపాడు,ఈపూరు, నకరికల్లు, అమరావతి, అచ్చంపేట మండలాల్లోని కొన్ని వార్డుల్లో జరిగిన ఎన్నిక
- గెలిచిన అభ్యర్థులకు ధ్రువీకరణపత్రాలు అందజేసిన ఆర్ఓలు

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

రొంపిచర్ల మండలం విప్పర్లపల్లి గ్రామంలో శనివారం పంచాయతి ఉప ఎన్నిక ప్రశాంతంగా జరిగాయి. ఆ గ్రామంలో 1వ వార్డుకు ఎన్నికలు జరిగాయి. ఆ వార్డులో మొత్తం 159 ఓట్లకు గాను 144 ఓట్లు పోలయ్యాయి. వార్డు సభ్యులుగా గాదె కొండారెడ్డి,గాదె రాఘవరెడ్డి పోటీచేశారు. వారిలో గాదె కొండారెడ్డికి 84 ఓట్లు రాగా, గాదె రాఘవరెడ్డికి 60 ఓట్లు వచ్చాయి. 24 ఓట్ల మెజార్టీతో వార్డు మెంబరుగా గాదె కొండారెడ్డి తన ప్రత్యర్థి గాదె రాఘవరెడ్డిపై గెలుపొందారు. అనంతరం వార్డుమెంబర్ గా గెలుపొందిన గాదె కొండారెడ్డికి ఎన్నికల రిటర్నింగ్ కె.ఆంజనేయులు ఎన్నిక ధ్రువీకరణపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో పోలింగ్ అధికారి టి.రాఘవేంద్రప్రసాద్, అదనపు పోలింగ్ అధికారి సాంబశివరావు, గ్రామ పంచాయతీ కార్యదర్శి ఫిరోజ్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-పెదకూరపాడు

మండలంలోని ముస్సాపురంలో వైసిపి మద్దతుదారు 8వ వార్డు లో బత్తుల విజయలక్ష్మి 10 ఓట్ల మెజా రిటీతో గెలుపొందినట్లు ఎండిఒ నరసింహారావు తెలిపారు. శనివారం ఆ వార్డుకు ఎన్నికలు జరిగాయి. మొత్తం 134 ఓట్లు ఉన్నాయి. వాటిలో 125 ఓట్లు పోలయ్యాయి. విజయలక్ష్మికి 67 ఓట్లు, బత్తుల నాగరాజుకు 57 ఓట్లు, ఒక ఓటు తిరస్కరణకు గురైందని వివరించారు.

ప్రజాశక్తి -ఈపూరు

మండలంలోని బొమ్మరాజుపల్లి, ఉప్పరపాలెంలలో జరిగిన ఉప ఎన్నికల్లో వైసిపి వర్గం వారు రెండు స్థానాలను కైవసం చేసుకోగా ఒక స్థానాన్ని టిడిపి వర్గం కైవసం చేసుకుంది. బొమ్మరాజుపల్లిలో 1 వ వార్డులో 146 ఓట్లకు గాను 135 ఓట్లు పోలయ్యాయి. అభ్యర్థి కాటం చిన వెంకటేశ్వర్లు కు 29 ఓట్లు, బోనబోయిన పెద సోమయ్యకు 106 ఓట్లు పడ్డాయి. 77 ఓట్ల ఆధిక్యంతో పెద సోమయ్య విజయం సాధించారు. 7వ వార్డులో 146 ఓట్లకు గాను 130 ఓట్లు పోలయ్యాయి. అభ్యర్థి బి.చిన్నా నాయక్ కు 42 ఓట్లు, పోర్ల నరసింహారావు కు 87 ఓట్లు పడ్డాయి. ఒక ఓటు చెల్లలేదు.45 ఓట్ల మెజార్టీతో పి.నరసింహారావు విజయం సాధించారు. అలాగే, ఉప్పరపాలెం పంచాయతిలో 8వ వార్డులో 124 ఓట్లకు 105 ఓట్లు పోలయ్యాయి.అభ్యర్థి మేకల లక్ష్మయ్యకు 58 ఓట్లు, ఎస్ బాలకృష్ణకు 44 ఓట్లు పడ్డాయి. మూడు ఓట్లు చెల్లలేదు. 14 ఓట్ల మెజార్టీతో విజయం సాధించినట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. అనంతరం అభ్యర్థులకు నియామక పత్రాలను అధికారులు అందజేశారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా వినుకొండ రూరల్ సీఐ యు సుధాకర్ రావు ఆధ్వర్యంలో ఈపూరు,బొల్లాపల్లి ఎస్సైలు షేక్ మహమ్మద్ ఫిరోజ్, గల్లా రవికష్ణ లు సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు.

ప్రజాశక్తి-నకరికల్లు

గుండ్లపల్లి ఐదవ వార్డుకు జరిగిన ఉప ఎన్నికలలో వైసిపి మద్దతుదారు జూపల్లి మోషే విజయం సాధించినట్లు ఎంపీడీవో బండి శ్రీనివాసరెడ్డి తెలిపారు. మొత్తం 534 ఓట్లకు 304 ఓట్లు పోలయ్యాయని తెలిపారు. తన సమీప ప్రత్యర్థి పోతయ్య పై284 ఓట్లతో మోషే విజయం సాధించడంతో గ్రామంలోని వైసిపి సానుభూతిపరులు కార్యకర్తలు, నాయకులు టపాసులు పేల్చి సంబరాలు చేశారు. ఎటువంటి అవాంఛనీయ సంఘ టనలు జరగకుండా సత్తెనపల్లి రూరల్ సిఐ కోటేశ్వరరావు ఆధ్వర్యంలో నకరికల్లు ఎస్ఐ బాలకృష్ణ యాదవ్ బందోబస్తు నిర్వహించారు.

ప్రజాశక్తి-అమరావతి

మండల పరిధిలోని ధరణికోట 11 వ వార్డు, ఎండ్రాయి రెండవ వార్డుకు ఉప ఎన్నికలు జరిగాయి. ధరణికోట 11వ వార్డు ఎన్నికల్లో గత పంచాయతీ ఎన్నికల్లో వార్డు మెంబర్ గా గెలిచిన కంభం పాటి శేషయ్య మృతి చెందడంతో జరిగిన ఉప ఎన్నికలో వైసిపి బలపరిచిన అభ్యర్థి కంభంపాటి జైల్ సింగ్, టిడిపి బలపరిచిన అభ్యర్థి బేతపూడి అనిల్ పై 50 ఓట్ల మెజారిటీతో విజయం సాధిం చారు. రిటర్నింగ్ అధికారి ఎ.బుజ్జిబాబు , జైల్‌సింగ్ విజయం సాధించినట్లుగా పత్రాన్ని అందజేశారు. ఎండ్రాయి రెండో వార్డుకు జరిగిన ఉప ఎన్నికల్లో టిడిపి బలపరిచిన అభ్యర్థి ఎడ్ల శ్రీనాథ్, బిజెపి బలపరిచిన అభ్యర్థి రమణ పై 85 ఓట్ల ఆధిక్యతతో విజయం సాధించాడు. ఎన్నికల సందర్భంగా అమరావతి సిఐ ఏవి బ్రహ్మం ఆధ్వర్యంలో పోలీసులు బందో బస్తు నిర్వహించారు.

ఒక్క ఓటు తేడాతో గెలుపొందిన సుంకర బుజ్జి

ప్రజాశక్తి-అచ్చంపేట

గెలుపొందిన అనంతరం మాట్లాడుతున్న చెరుకుపాలెం నాల్గో వార్డు అభ్యర్థి సుంకర బుజ్జి

మండల పరిధిలోని కొండూరు మాదిపాడు చెరుకుపాలెం గ్రామాల్లో వార్డు సభ్యుల ఎన్నికలలో టిడిపి మద్దతు అభ్యర్థులు గెలుపొందారు. కొండూరు లో 10 వార్డులో 275 ఓట్లకు గాను 256 ఓట్లు పోలయ్యాయి. టిడిపి అభ్యర్థి గాదె చిన్న గంగయ్య(8) ఓట్లు తేడాతో వైసిపి మద్దతుదారుపై గెలుపొందాడు. అదేవిధంగా పదకొండవ వార్డులో 275 ఓట్లకు గాను 254 పోలయ్యాయి. టిడిపి మద్దతు అభ్యర్థులు పి.చిన్నవెంకయ్య 61 ఓట్ల మెజారిటీతో, చెరుకుపాలెంలో 10వ వార్డు అభ్యర్థి సుంకర బుజ్జి ఒక్క ఓటు తేడాతో గెలుపొందాడు. చెరుకుపాలెంలో 225 ఓట్లకు గాను188 ఓట్లు పోలయ్యాయి. ఇది జడ్పిటిసి అభ్యర్థి తుమ్మ విజయ ప్రతాప రెడ్డి గ్రామం కావడంతో ఉత్కంఠ నెలకొంది. మూడుసార్లు రికౌంటింగ్ జరిగింది. మాదిపాడు 4వ వార్డులో 225 ఓట్ల కు గాను 204 ఓట్లు పోలయ్యాయి. ఇక్కడ టిడిపి, జనసేన మద్దతు అభ్యర్థి షేక్ నాగూర్ బి 25 ఓట్లు మెజారిటీతో గెలు పొందారు.

విప్పర్లపల్లిలో గెలుపొందిన అభ్యర్థి గాదె కొండారెడ్డికి ధ్రువీకరణ పత్రం అందజేస్తున్న అధికారి

బొమ్మరాజుపల్లిలో గెలుపొందిన అభ్యర్థులు పి.నరసింహారావు,బి,పెద్ద సోమయ్య, ఎం.లక్ష్మయ్య

గెలుపొందిన అభ్యర్థి జైల్‌సింగ్‌కి ధ్రువీకరణ పత్రం అందజేస్తున్న రిటర్నింగ్ అధికారి

గుండ్లపల్లి పోలింగ్ బూత్ లో ఓటర్లు

జాతీయ స్థాయి వాలీబాల్ పోటీలకు 'కేంద్రీయ' విద్యార్థులు

ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్

కేంద్రీయ విద్యాలయ హైదరాబాద్ రీజియన్ స్థాయిలో జరిగిన వాలీబాల్ పోటీల్లో సత్తెనపల్లి కేంద్రీయ విద్యార్థులు మొదటి స్థానాన్ని కైవసం చేసుకున్నారు. హైదరాబాద్ రీజనల్ స్థాయిలో అండర్-14, లో బాల బాలికలకు, రెండు విభాగాలుగా పోటీలు నిర్వహించారు. బాలికలకు ఈ నెల 16,17 న బాలురకు ఈ నెల 18 ,19 తేదీల్లో పోటీలు నిర్వహించగా, అండర్-14 బాలుర, బాలికల విభాగం లో సత్తెనపల్లి కేంద్రీయ విద్యాలయం విద్యార్థుల జట్టులు ప్రథమ స్థానం కైవసం చేసుకుకొని వ్యక్తి గత బంగారు పతకాలు సాధించారు. అండర్ -14 బాల బాలికల జుట్టు , అండర్ -17 లో ఇద్దరు బాలికలు 52 వ అల్ ఇండియా కేంద్రీయ విద్యాలయ జాతీయ స్థాయి పోటీలకు హైదరాబాద్ రీజియన్ తరపున సత్తెనపల్లి కేంద్రీయ విద్యాలయ విద్యార్థులు అర్హత సాధించినట్లు ఫిజికల్ డైరెక్టర్ ఇన్చార్జి ప్రిన్సిపాల్ బి.కిరణ్ రెడ్డి శనివారం తెలిపారు.ఈ సందర్భంగా .కిరణ్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల నిరంతరం విద్యార్థుల శ్రమ,ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లితండ్రుల ప్రోత్సాహంతో గెలుపు సాధ్యమైందన్నారు. రానున్న రోజులలో మరిన్ని క్రీడలలో ఉత్సహంగా పాల్గొని బహుమతులు గెలుచుకునేందుకు విద్యార్థులను తీర్చిదిద్దుతామని, అందుకు తల్లితండ్రులు సహకారం అవసరమని అన్నారు. విజయం సాధించిన విద్యార్థులకు పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు క్రీడాకారులను ప్రత్యేకంగా అభినందించారు.

వాలీబాల్ పోటీల్లో ప్రథమ స్థానంలో నిలిచిన కేంద్రీయ విద్యాలయ విద్యార్థులు

వట్టిచెరుకూరు మండలంలో సభలో మాట్లాడుతున్న దీప్తి మనోజ

గుంటూరులో పీడీకి వినతిపత్రం ఇస్తున్న నాయకులు

అంగన్వాడీలకు పనిభారం తగ్గించాలి

- సాంకేతిక సమస్యలు పరిష్కరించాలి
- బకాయిలు తక్షణమే చెల్లించాలి
- అంగన్వాడీల పోరుయాత్ర ముగింపులో నాయకులు

ప్రజాశక్తి-గుంటూరు

అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలని సిఐటియు అనుబంధ ఏపీ అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ గుంటూరు జిల్లాలో చేపట్టిన పోరుయాత్ర శనివారం ముగిసింది. ఈనెల 16న ప్రారంభమైన యాత్ర జిల్లాలోని అన్ని మండలాల్లో పర్యటించి, అంగన్‌వాడీల సమస్యలను తెలుసుకుంటూ యాత్ర చేపట్టారు. యాత్రకు అంగన్‌వాడీల నుండి అపూర్వ స్పందన లభించింది. ముగింపు సందర్భంగా గుంటూరు చేరుకున్న యాత్రకు కలెక్టరేట్ వద్ద గుంటూరు అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు పూలతో ఘనస్వాగతం పలికారు. అనంతరం కలెక్టరేట్ నుండి స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ కార్యాలయం వరకూ ర్యాలీగా వెళ్లి పీడీ మనోరంజనికి వినతిపత్రం అందచేశారు. యాత్రలో అంగన్‌వాడీలు తమ దృష్టికి తెచ్చిన సమస్యలపై యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు వై.నేతాజి, జిల్లా ప్రధాన కార్యదర్శి పి.దీప్తి మనోజ ఇతర నాయకులు వినతిపత్రం అందచేశారు. కొత్త యాప్‌లలో పనిచేయటం కష్టంగా ఉందని, నెట్ బ్యాలెన్స్ సరిపోవట్లేదని, కొన్ని ప్రాంతాల్లో నెట్‌వర్క్ సమస్యలు ఉన్నాయని నాయకులు వివరించారు. కావున అంగన్‌వాడీలకు తగిన శిక్షణ ఇవ్వాలని, సరిపడా నెట్ బ్యాలెన్స్ ఇవ్వాలని, నెట్‌వర్క్ పనిచేయని ప్రాంతాల్లో ప్రత్యామ్నాయ మార్గాలు సూచించాలన్నారు. ఫోన్‌లో డేటా నమోదు చేస్తే రికార్డు వర్క్ నుండి మినహాస్తామని మొదట చెప్పారని, కానీ ఇప్పుడు రెండూ చేయాలంటున్నారన్నారు. దీని వల్ల అంగన్‌వాడీపై పనిభారం పెరిగిందన్నారు. ఏదో ఒక పనికి పరిమితం చేయాలన్నారు. అలాగే పాడైపోయిన వంటపాత్రల స్థానంలో కొత్త వంటపాత్రలు ఇవ్వాలన్నారు. గతంలో కొన్ని చోట్ల ఒక బర్నర్ ఉన్న గ్యాస్‌స్టౌవ్‌లు ఇచ్చారని, దీంతో వంట ఆలస్యం అవుతుందని, రెండు బర్నర్లు ఉన్న స్టౌవ్‌లు ఇవ్వాలన్నారు. తుళ్లూరు మండలంలో ఉన్న అంగన్‌వాడీలు తాడికొండకు వెళ్లి సిలిండర్ తెచ్చుకోవాల్సి వస్తుందని, కావున సెంటర్ దగ్గరలో ఉన్న ఏజెన్సీకి మార్చాలని కోరారు. ప్రతి సెంటర్‌కు గర్భిణులు, బాలింతలు కూర్చునేందుకు కుర్చీలు, రికార్డులు పెట్టుకోవటానికి బీరువాలు సమకూర్చాలని, ప్రతి అంగన్‌వాడీ కేంద్రానికి ఫిల్టర్ నీరు సరఫరాకు బడ్జెట్ కేటాయించాలన్నారు. వర్కర్స్ పోస్టులు ఖాళీ అయినప్పుడు అర్హులైన హెల్పర్లు దరఖాస్తు చేసుకుంటే సిడిపిఒ కార్యాలయంలో అక్‌నాలెడ్జ్‌మెంట్ ఇవ్వట్లేదని, పిడి ఆఫీసుకు ఆ దరఖాస్తులు పంపించటంలో తీవ్ర జాప్యం జరుగుతుందని, దీంతో రాజకీయ జోక్యం పెరిగి హెల్పర్లకు అన్యాయం జరుగుతుందన్నారు. పెండింగ్‌లో ఉన్న సెంటర్ అద్దెలు ఇవ్వాలని, అంగన్‌వాడీల ఖాతాల్లోనే అద్దెలు జమ చేయాలని, సొంత భవనాలు ఉన్న చోట్ల మరుగుదొడ్లు, ప్రహరీగోడలు, ఇతర రిపేర్లు చేపట్టాలన్నారు. పాత నల్లపాడు ప్రాజెక్ట్ పరిధిలోని అంగన్‌వాడీలకు పెండింగ్‌లో ఉన్న ఒక నెల జీతం, నాలుగు నెలల అద్దెలు చెల్లించాలని కోరారు. ఈ సందర్భంగా పీడీ స్పందిస్తూ ప్రాజెక్ట్‌ల వారీగా సమస్యలను తెలుసుకొని పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ యూనియన్ కోశాధికారి టి.రాధ, సిఐటియు జిల్లా నాయకులు బి.లక్ష్మణరావు, నగర తూర్పు, పశ్చిమ సిఐటియు ప్రధాన కార్యదర్శులు కె.శ్రీనివాసరావు, బి.ముత్యాలరావు, అంగన్‌వాడీ యూనియన్ నాయకులు శ్యామలా, కె.పద్మ, పి.నవరత్నమణి పాల్గొన్నారు.

వట్టిచెరుకూరులో అధికారులకు వినతి

అంగన్‌వాడీ పోరుయాత్ర శనివారం వట్టిచెరుకూరు చేరుకుంది. ఈ సందర్భంగా మండల కేంద్రంలో నిర్వహించిన సభకు యూనియన్ మండల కార్యదర్శి పి.నవరత్నమణి అధ్యక్షత వహించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి పి.దీప్తి మనోజ మాట్లాడుతూ గత ఎన్నికల్లో జగన్మోహన్‌రెడ్డి తాము అధికారంలోకి వస్తే తెలంగాణ కంటే అదనంగా వెయ్యి రూపాయాలు అదనంగా వేతనాలు ఇస్తామని హామీ ఇచ్చారని, కానీ రూ.2వేలు తక్కువ జీతం ఇస్తున్నారన్నారు. సంక్షేమ పథకాలు అంగన్‌వాడీలకు వర్తింప చేసేలా చర్యలు తీసుకోవాలని, యూనిఫామ్‌లు ఇవ్వాలని, వేతనంతో కూడిన మెడికల్ లీవులు ఇవ్వాలని, సర్వీసులు ఉండి చనిపోయిన వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం, బీమా సదుపాయం కల్పించాలని కోరారు. జిల్లా గౌరవాధ్యక్షులు వై.నేతాజి మాట్లాడుతూ సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం అంగన్‌వాడీలకు గ్రాట్యుటీ అమలు చేయాలని కోరారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీలు మాట్లాడుతూ కొత్తగా నిర్మించిన భవనాలకు మరుగుదొడ్లు లేవని తెలిపారు. విద్యుత్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ డివిజన్ అధ్యక్షులు నాదెండ్ల రామయ్య యాత్రకు మద్దతు పలికారు. సభలో యూనియన్ ప్రాజెక్ట్ కార్యదర్శి బి.లక్ష్మణరావు, వట్టిచెరుకూరు సిఐటియు మండల కార్యదర్శి జి.నాగరాజు, అంగన్‌వాడీలు ధనలక్ష్మి, లక్ష్మీ, అనురాధ పాల్గొన్నారు. అనంతరం నూతన మండల కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్ష, కార్యదర్శులుగా అనురాధ, నవరత్నమణి, కోశాధికారిగా శిరీష ఎన్నికయ్యారు. **ప్రజాశక్తి - చేబ్రోలు** : చేబ్రోలు లోని సిఐటియు కార్యాలయంలో అంగన్వాడీల సభ రత్న మంజుల అధ్యక్షతన నిర్వహించారు. సభలో సిఐటియు జిల్లా అధ్యక్షులు దండా లక్ష్మీనారాయణ మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం కంటే వెయ్యి రూపాయలు అదనంగా వేతనాలు పెంచుతానని చెప్పిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మాటలు నిలబెట్టుకోవాలని అన్నారు. మంచినీళ్లు, టాయిలెట్స్ లేని అంగనవాడి స్కూల్ లకు తక్షణమే ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు వై నేతాజీ, యూనియన్ జిల్లా కార్యదర్శి దీప్తి మనోజ, నాయకులు బి లక్ష్మణరావు, పద్మ, బాజీ తదితరులు పాల్గొన్నారు. **పెదకాకాని** :అంగన్వాడి పోరు యాత్ర పెదకాకాని వచ్చిన సందర్భంగా యాత్ర నుద్దేశించి జరిగిన సభలో అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి దీప్తి మనోజా మాట్లాడుతూ అంగన్వాడీలకు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటీఇవ్వాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీల గుంటూరు జిల్లా పోరు యాత్ర శనివారం పెదకాకాని మండలం కేంద్రంలోని ప్రజా సంఘాల కార్యాలయంలో సభ నిర్వహించారు. అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ గుంటూరు జిల్లా గౌరవాధ్యక్షులు వై నేతాజీ మాట్లాడుతూ అంగనవాడి వర్కర్స్ ఐక్యమత్యంగా పోరాడితేనే సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు. పోరాటాలతోనే ఏప్రభుత్వం అయినా దిగొస్తుందని అన్నారు. యూనియన్ జిల్లా నాయకులు టి.రాధ మాట్లాడుతూ అంగన్వాడీల పోరాటం వివిధ రంగాల్లో పనిచేసేకార్మికులకు స్ఫూర్తిదాయకంగా ఉందని అన్నారు. సభలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు నన్నపనేని శివాజీ, అంగన్వాడీ జిల్లా నాయకులు కె.పద్మ, బాజీద్బీ, నవరత్నమణి, ధనలక్ష్మి, నవజ్యోతి, సిఐటియు జిల్లా కార్యదర్శి బి లక్ష్మణరావు తదితరులు మాట్లాడారు.

వట్టిచెరుకూరులో అధికారులకు వినతి

పెదకాకానిలో మాట్లాడుతున్న వై నేతాజీ

చేబ్రోలులో మాట్లాడుతున్న దండా లక్ష్మీనారాయణ

పెదకాకాని సభలో మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి పాశం రామారావు

కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై 25న సభ

జయప్రదం చేయాలని సిపిఎం నాయకుల విస్తృత ప్రచారం

పెదకాకాని : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాలు - ప్రస్తుత రాజకీయ పరిణామాలపై 25తేదీన గుంటూరు వెంకటేశ్వరా విజ్ఞాన మందిరంలో మధ్యాహ్నం 3గంటలకు నిర్వహించే సభలో ముఖ్య వక్తగా సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బివి రాఘవులు హాజరవుతారని, సభను జయప్రదం చేయాలని సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి పాశం రామారావు కోరారు. శనివారం పెదకాకాని సుందరయ్య భవన్‌లో సిపిఎం మండల కార్యదర్శి నన్నపనేని శివాజి అధ్యక్షతన నిర్వహించిన విస్తృత సమావేశంలో పాశం రామారావు మాట్లాడుతు కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చాక నిత్యజీవితావసరాలు ధరలు, పెట్రోల్ డీజిల్, వంట గ్యాస్ ధరలు పెరిగిపోయాయన్నారు.ప్రజల ఆదాయాలు తగ్గి దుర్భర జీవితాలు గడుపుతున్నారని, ఈ విధానాలకు వ్యతిరేకంగా ఐక్యంగా ఉద్యమించాలని కోరారు. మణిపూర్‌లో గత నాలుగు నెలలుగా తెగల మధ్య ఘర్షణలు, మైనార్టీపైన గిరిజనులపైన మూకదాడులు జరుగుతున్నా కేంద్ర ప్రభుత్వం స్పందించడం లేదని ఈ ఘటలనకు ప్రధాని మోడి బాధ్యత వహించాలన్నారు. సిపిఎం మండల కార్యదర్శి ఎన్ శివాజి మాట్లాడుతు 25న సభను జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు బివి నరసింహారావు, కె సత్యన్నారాయణ, ఎస్ నీలాంబర్, సాంబయ్య పాల్గొన్నారు.

ప్రజాశక్తి -తెనాలి :సిపిఎం ఆధ్వర్యంలో 25న గుంటూరులో జరిగే సభను జయప్రదం చేయాలని సిపిఎం నాయకులు ములక శివ సాంబిరెడ్డి పిలుపునిచ్చారు. శనివారం ఆయన రూరల్ గ్రామాలు గుడివాడ, కొలకలూరు, కాజీపేట గ్రామాలలో పర్యటించి కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో జ్యోతుల కోటేశ్వరరావు, బండి సుధాకర్, తురక ఏసు పాదం, వి మరియదాసు, సిహెచ్ పిచ్చయ్య పాల్గొన్నారు.

తెనాలి మండలంలో ప్రచారంలో సాంబిరెడ్డి తదితరులు

ప్రజాశక్తి-తాడేపల్లి 25వ తేదీ గుంటూరు లో జరిగే సిపిఎం సభను జయప్రదం చేయాలని ముద్రించిన కరపత్రాలను శనివారం తాడేపల్లి మేకా అమరారెడ్డి భవన్‌లో ఆ పార్టీ నాయకులు ఆవిష్కరించారు. సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు బి.వి.రాఘవులు పాల్గొనే ఈ సభను జయప్రదం చేయాలని సీనియర్ నాయకులు జొన్నా శివశంకరరావు కోరారు. కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి బూరుగ వెంకటేశ్వర్లు, నాయకులు గాదె సుబ్బారెడ్డి, వేముల దుర్గారావు, డివి భాస్కరరెడ్డి, ఎం.దుర్గారావు, ఎండి బాజ్జీ, టి.నాగేశ్వరరావు, బాబు పాల్గొన్నారు.

తాడేపల్లిలో పాంప్లెట్ ఆవిష్కరణలో జొన్నా తదితరులు

భారీ ర్యాలీతో లోకేష్ పాదయాత్రకు...

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి, ఎన్టీఆర్ ట్రస్ట్ డైరెక్టర్ మన్నవ మోహన కృష్ణ శనివారం భారీ ర్యాలీతో ఉండవల్లిలోని లోకేష్ పాదయాత్రకు తరలివెళ్లారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలో 350 కిలోమీటర్లకు పైగా యువగళం పాదయాత్ర విజయవంతంగా పూర్తిచేసుకున్న సందర్భంగా యువనేత నారా లోకేష్ శుభాకాంక్షలు తెలియచేస్తూ గుంటూరు నుంచి మంగళగిరి వరకు 150 కార్లతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మోహన కృష్ణ జెండా ఊపి కార్ ర్యాలీని ప్రారంభించారు. గుంటూరు జిల్లాలో ఈ కార్ల ర్యాలీ కార్యకర్తల్లో నూతన ఉత్తేజాన్ని నింపుతూ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. గుంటూరు నుండి ఉండవల్లి వరకు జరిగిన ర్యాలీలో యువకులు, పార్టీ కార్యకర్తలు, మన్నవ అనుచరలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర గుంటూరు జిల్లా నుండి కృష్ణాజిల్లాలోకి అడుగుపెడుతున్న సందర్భంగా పెదవడ్లపూడి వాసులు తమ మద్దతును తెలియజేశారు. వడ్లపూడి గ్రామం నుండి పాతూరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో కార్యకర్తలు అభిమానులు తమ మద్దతును తెలియజేశారు. గ్రామ యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఎస్ఇబి అసిస్టెంట్ కమిషనర్‌గా డిఎం విజయకు పదోన్నతి

ప్రజాశక్తి - తెనాలి

స్థానిక ఏపీఎస్బిసిఎల్ డిపో మేనేజర్‌గా పనిచేస్తున్న కె విజయ స్పెషల్ ఎంఫోర్స్మెంట్ బ్యూరో అసిస్టెంట్ కమిషనర్ గా పదోన్నతి పొందారు. పదోన్నతి పై మంగళగిరి హెడ్ క్వార్టర్స్‌కు వెళ్లిన ఆమె అభినందన సభ శనివారం ఐఎంఎల్ డిపో ఆవరణలో నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు సిబ్బంది మాట్లాడుతూ పదోన్నతి విజయ ఎంతో సమర్ధవంతంగా డిపో మేనేజర్‌గా పని చేశారని భవిష్యత్తులో మరింత ఉన్నత సయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఆమెను ఘనంగా సత్కరించారు. అలాగే విజయ స్థానంలో డిపో మేనేజర్ గా బాధ్యతలు స్వీకరించిన అరుణ కుమారిని కూడా అభినందించారు. కార్యక్రమంలో వేర్హౌసింగ్ గోడౌన్స్ మేనేజర్ ఎం శ్రీనివాసరావు, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సిఐలు శ్రీనివాస్ మూర్తి, ప్రమీల, సిబ్బంది హనుమారావు, కేశవరావు, రామ్మోహన్, హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

మృతుని భార్యకు చెక్కు అందజేస్తున్న అదనపు ఎస్పీ రాఘవేంద్ర

ఎఎస్సై కుటుంబానికి పోలీస్ శాఖ ఆర్థిక సాయం

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా :క్యాన్సర్ సోకి చికిత్స పొందుతూ ఈ ఏడాది ఏప్రిల్ నెలలో మతి చెందిన ఏ.ఎస్.ఐ చంద్రశేఖర్ రెడ్డి కుటుంబా నికి పల్నాడు పోలీసు శాఖ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.పల్నాడు జిల్లా ఎస్పీ వై.రవిశంకర్ రెడ్డి ఆదేశాల మేరకు మతి చెందిన ఏ.ఎస్.ఐ చంద్రశేఖర్ రెడ్డి భార్య పుణ్యాల వెంకటరమణకు రూ 1.50 లక్షల చెక్కును అదనపు ఆర్.రాఘవేంద్ర శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో అందజేశారు. మతుని కుటుంబానికి శాఖ పరంగా రావాల్సిన మిగిలిన అన్ని బెనిఫిట్స్ సకాలంలో అందజేస్తామని, భవిష్యత్తులో పోలీస్ శాఖ ఆ కుటుంబానికి అండగా ఉంటుందని అదనపు ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ.ఏ.ఓ కెడివి రామారావు, పోలీస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ టి. మాణిక్యాలరావు పాల్గొన్నారు.

విద్యార్థికి ఆర్థిక సహాయం అందచేసిన కన్నా

ప్రజాశక్తి సత్తెనపల్లి రూరల్

సత్తెనపల్లి పట్టణంలో జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో 10 వ తరగతి చదివి 568 మార్కులు పొందిన చల్లా జయశ్రీ కి కన్నా రంగయ్య చారిటబుల్ ట్రస్టు ద్వారా 15000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని టిడిపి ఇన్చార్జి మాజీ మంత్రి కన్నా లక్ష్మీ నారాయణ శనివారం అందచేశారు.ట్రిబుల్ ఐటీలో సీటు సాధించిన జయశ్రీని కన్నా లక్ష్మీనారాయణ అభినందించారు.ఈ కార్యక్రమంలో కంబాల వెంకటేశ్వ రావు పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి. నూర్ భాషా జానీ బాబు పాల్గొన్నారు.

శాస్త్రవేత్త బ్లేజ్ పాస్కల్ వర్ధంతి

ప్రజాశక్తి-పెదకూరపాడు

మండలంలోని 75త్యాళ్ళూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం సాయంత్రం పాస్కల్ సూత్రం కనిపెట్టిన శాస్త్రవేత్త బ్లేజ్ పాస్కల్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ద్రవ పదార్థంలో ఏదైనా ఒక బిందువు వద్ద పీడనాన్ని ఉపయోగించడం జరిగితే ఆ పీడన ప్రభావం ఆ ద్రవ పదార్థం అన్ని వైపులకు సమానంగా విస్తరిస్తుందనే పాస్కల్ సూత్రాన్ని ఆధారంగా చేసుకుని సిరెంజ్ని, హైడ్రాలిక్ ప్రెస్ ను, హైడ్రాలిక్ బ్రేక్ను రూపొందించటం జరిగిందని సైన్స్ ఉపాధ్యాయులు పేర్కొన్నారు. జామెట్రీ, ప్రాబబిలిటీ, హైడ్రోస్టాటిక్స్,ఎంటగ్రల్ కాలిక్యులస్ అంశాల మీద పాస్కల్ చెసినవిలువైన పరిశోధనలు మానవాళికి ఎంతగానో ఉపయోగపడ్డాయని వక్తలు కొనియాడారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు అన్నపురెడ్డి శ్రీనివాస రెడ్డి,పీసి చైర్మన్ జీ.శ్రీనివాస రెడ్డి, సైన్స్ ఉపాధ్యాయులు బాజీఖాన్, వెంకటరమణ, సుబ్బారావు,భాస్కర్ రెడ్డి,అరుణ,విద్యార్థులు పాల్గొన్నారు.

30న ఐదు లక్షల గృహప్రవేశాలు

మంత్రి అంబటి రాంబాబు

ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్

రాష్ట్ర వ్యాప్తంగా ఆగస్టు 30వ తేదీన ఐదు లక్షల గృహ ప్రవేశాలే లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తోందని ,ఇందుకు అవసరమైన అన్ని వసతులు, వనరులు కల్పించాలని రాష్ట్ర జల వనరుల శాఖా మంత్రి అంబటి రాంబాబు అన్నారు. సత్తెనపల్లి మండలం ధూళిపాళ్ల లో జరుగుతున్న - జగనన్న కాలనీ ఇళ్ల నిర్మాణాలను మంత్రి అంబటి రాంబాబు శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లా డుతూ ఆర్చి , రహదారుల నిర్మాణాన్ని వేగంగా పూర్తి చేయా లని అధికారులను ఆదేశించారు. లే అవుట్ల అభివృద్ధికి ప్రభుత్వం రూ. 2.3 కోట్ల నిధులు మంజూరు చేసిందని వీటిని వినియోగించుకోవాలని సూచించారు. ఈ లేఅవుట్లలో 1149 గహాలు మంజూరు కాగా 316 గహాలు పూర్తయ్యాయని, మిగిలిన వివిధ దశల్లో ఉన్నాయని అధికారులు ఆయనకు వివరించారు. మంత్రి అంబటి తో పాటు మున్సిపల్ నాయకులు చల్లంచర్ల సాంబశివరావు, రూరల్ మండల కన్వీనర్ రాయపాటి పురుషోత్తమరావు, మున్సిపల్ కమిషనర్ కొలిమి షమ్మీ, ధూళిపాళ్ల సొసైటీ చైర్మన్ నలబోతు శివన్నారాయణ, అబ్బూరు వీరాంజ నేయులు, చిలక జైపాల్ , బొడ్డు వెంకటేష్ మున్సిపల్, హౌసింగ్ ఏఈ లు ,వర్క్ ఇన్స్పెక్టర్లు తదితరులు ఉన్నారు.

ధూళిపాళ్ల జగనన్న కాలనీ లో ఇళ్ళ నిర్మాణాలను పరిశీలిస్తున్న మంత్రి అంబటి రాంబాబు

బిసి గర్జనను విజయవంతం చేయండి

ప్రజాశక్తి-సత్తెనపల్లి టౌన్

ఈ నెల 22న నియోజకవర్గ స్థాయిలో నిర్వహిస్తున్న బీసి గర్జనను బిసీ నేతలు వితయవంతం చేయాలని రాష్ట్ర మంత్రి అంబటి రాంబాబు , ఎంపీ లావు శ్రీకష్ణ దేవరాయలు అన్నారు. శనివారం వడ్డెర సంగనాయకులతో స్థానిక నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సభలో వారు ముఖ్యనేతలు గా పాల్గొని మాట్లాడారు. మంత్రి అంబటి మాట్లాడుతూ గత చరిత్రలోఎన్నడూలేని విధంగా తమ ప్రభుత్వ హయాంలో బీసీలకు పెద్దపీట వేసింది అన్నారు . బిసీ నేతలు అయిన నిమ్మకాయల రాజ నారాయణ , నాగార్జున యాదవ్లకు రాష్ట్ర స్థాయిలో ఉన్నత పదవులు ఇచ్చిన ఘనత తమ ప్రభుత్వానికే దక్కుతుంది అన్నారు . కార్యక్రమంలో యార్డు చైర్మన్ పి.బాబురావు, గుంటూరు కార్పొరేషన్ మాజీ మేయర్ తాడిసెట్టి మురళి, పి.సూరి బాబు, మున్సిపల్ నాయకులు సాంబశివరావు , షేక్ నాగుల్ మీరాన్, తదితర నాయకులు పాల్గొన్నారు .



మాట్లాడుతున్న మంత్రి అంబటి. పక్కన ఎంపీ శ్రీకష్ణ దేవరాయలు

గురజాడ ఎప్పటికీ స్ఫూర్తిదాయకం

సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్న విద్యార్థులు

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

తెలుగు భాషా, సాహిత్య మేళా అనే అంశంపై నరసరావుపేట భువన చంద్ర టౌన్ హాల్లో శనివారం నెల నెలా సాహిత్య మేళా కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి హాజరై ప్రసంగించారు. సాహిత్యం, క్రమశిక్షణ,దేశభక్తి, పఠనా శక్తి, తెలుగు పుస్తకాలను చదవాలని, భాష పై పట్టు సాధించాలని పిలుపునిచ్చారు. సాహిత్యం ,తెలుగు భాష పై పట్టు ఉన్నవారే ఉన్నతం గా ఆలోచిస్తారని, తెలివితేటలు కలిగిన వారుగా తయారవుతారని, సమాజంలో ఉన్న దురాచారాలను రూపమాపడానికి వైతాళికులు మాత్రమే మెల్కొల్పుతారని గమనించాలని పేర్కొన్నారు.జాతీయ ఉద్యమంలో స్వాతంత్ర సమర యోధులు అందరూ కలిసి కట్టుగా ఉండాలని దూర దష్టితో ఆలోచించి రచనలు చేశారని గుర్తు చేశారు. జ్యోతి ప్రజ్వలనతో అతిథులు ప్రారంభించి, తెలుగుతల్లి - గురజాడ అప్పారావుల చిత్ర పటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.పలువురు మహిళా ఉపాధ్యాయులు పాడిన పాటలు అందరినీ ఉత్సహపరచగా, పలువురి అతిథులు గురజాడ అప్పారావు రచనల చేసిన ప్రసంగాలు ఆహుతుల్లో సంతోషాన్ని నింపాయి.నవయుగ వైతాళికులు గురజాడ అప్పారావు - ఆధునికత అనే రచనలు అందరిలో ఆలోచనలు నింపాయని, మానవాళికి, విశ్వ ప్రేమ తత్వం కలిగి ఉండాలని అతిథులు సభలో ప్రసంగించారు.గురజాడ అప్పారావు ప్రసంగాలను పలువురు అతిథులు కన్యాశుల్కం, దేశమంటే మట్టి కాదోయ్, దేశమంటే మానుషు లోయి అనే నాటకం రచనలను ఉపాధ్యాయు లు చెప్పిన ప్రసంగం నెల నెలా సాహిత్య మేళ కార్యక్రమం లో అబ్బుర పరిచాయి.కులాల అంతరాలు, మతాల దష్టి తగ్గిపోయి ఆత్మగౌరవ అంశాలు మనిషికి దగ్గర అవుతున్నాయని పలువురు అతిథులు ప్రసంగించారు.కార్యక్రమాన్ని నిర్వహిస్తు నందుకు పలువురు సాహిత్య ప్రేమికులు తమ ఉదారతను విరాళాలను ప్రకటించారు.రాబోయే రోజుల్లో కార్యక్రమాలను మరింత అందంగా నిర్వహించాలంటే ఉపాధ్యాయుల సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు, పెద్దలు పాల్గొన్నారు.

తెలుగుతల్లి, గురజాడ చిత్ర పటాలకు పూల మాల వేసి నివాళులర్పిస్తున్న జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ తదితరులు

నిరుపయోగంగా తాగునీటి బోరు

ప్రజాశక్తి -కారంపూడి

స్థానిక మాచర్ల రోడ్ లోని పోలీస్ స్టేషన్ కు పది అడుగుల దూరంలో గల మంచినీటి బోరు రిపేరు అయ్యి గత కొన్ని నెలలుగా నిరుపయోగంగా ఉన్నది. అయినా గాని రిపేర్ కి వచ్చిన ఈ మంచినీటి బోరును రిపేరు చేయించకుండా సదరు అధికారులు పట్టినట్టు వ్యవహరిస్తున్నారు. ఈ మంచి నీటి బోరు చుట్టుపక్కల గహాల వారికి, పాదచారులకు దాహార్తి తీర్చేందుకు ఉపయోగకరంగా ఉంటుందని సుమారు 30 సంవత్సరాల క్రితం ప్రభుత్వాధికారులు వేయించారు. ఈ మంచినీటి బోరు నాలుగు నెలల క్రితం రిపేరుకు వచ్చింది. అప్పటినుండి ఈ బోరు రిపేరు చేయక అలాగే నిరుపయోగంగా ఉంది. ఈ బోరుకు ఇరువైపులా రెండు పాఠశాలలు కూడా కలవు. స్కూల్ కి వెళ్లే పిల్లలకు ఉపయోగకరంగా ఉంటుంది. దగ్గర్లో అన్ని ప్రభుత్వ శాఖల కార్యాలయాలు ఉండటం వలన మండలంలోని అన్ని గ్రామాల నుండి వారి వారి పనుల నిమిత్తం ప్రభుత్వ కార్యాలయాలకు సామాన్య ప్రజలు వస్తుంటారు. అలాంటి వారికి కూడా ఈ మంచినీటి బోరు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. ఇంత ఉపయోగకరంగా ఉన్న ఈ మంచినీటి బోరు నిరుపయోగంగా ఉండటం వలన సామాన్య ప్రజలు అనేక ఇబ్బందులకు గురి అవుతున్నారు. ఇంత మందికి ఉపయోగకరంగా ఉండే ఈ మంచినీటి బోరు ను రిపేరు చేయించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. పంచాయతీ అధికారులు ఇప్పటికైనా స్పందించి రిపేరు కు వచ్చిన మంచినీటి బోరును రిపేరు చేయించి సామాన్య ప్రజలకు ఉపయోగకరంగా ఉండేలా చేయాలని స్థానిక ప్రజలు కోరుకుంటున్నారు.

పేదలందరికీ ఇళ్ల పట్టాలు మంజూరు చేయండి

ప్రజాశక్తి-మంగళగిరి రూరల్

మంగళగిరి రూరల్ మండలం కాజా గ్రామంలో పుల్లయ్యనగర్, సుందరయ్య నగర్, వెంకటరెడ్డి పాలెం చెరువు లో నివాసం ఉంటున్న పేదలందరికీ ఇళ్ల పట్టాలు మంజూరు చేయాలని కోరుతూ సిపిఎం ఆధ్వర్యంలో శనివారం గ్రామంలో గ్రూపు సమావేశాలు నిర్వహించి అర్జీలు పెట్టించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు ఈమని అప్పారావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వై.యస్. జగన్ మోహన్ రెడ్డి పేదలందరికీ ఇళ్ల పట్టాలిస్తామని హామీ ఇచ్చారని, అధికారంలోకి వచ్చి నాలుగేళ్లు అవుతున్న ఇంతవంకూ పట్టాలు మంజూరు చేయలేదని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం అసైన్మెంట్ భూముల్లో నివాసం ఉంటున్న వారికి పట్టాలిస్తామని చెప్పిందని , చెరువు పోరంబోకులో నివాసం ఉన్న వారికి కూడా పటాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. కాజలో గత నలభై ఏళ్లుగా నివాసం ఉంటున్న వారికి ఇంతవరకు ఇళ్ల పట్టాలివ్వలేదని, దీంతో ప్రభుత్వం కల్పించే సదుపాయాలు వారు అందుకోలేకపోతున్నారని అన్నారు. ఇళ్ల పట్టాలు మంజూరు చేయాలని కోరుతూ ఈ నెల 21వ తేదీ సోమవారం సచివాలయం వద్ద ధర్నా నిర్వహించనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు భీమిరెడ్డి కోటేశ్వరి, మండల నాయకులు టి .ప్రసాద్ రెడ్డి, ఏ. సాంబి రెడ్డి , కే. గోపాల్ రెడ్డి, జి. గోపాల్ రెడ్డి, బి. సత్యమారెడ్డి, ఎస్. రామిరెడ్డి, ఈ. బ్రహ్మారెడ్డి, ఎం .శివయ్య, ఎం. అరుణ తదితరులు పాల్గొన్నారు.

కాజలోని పేదలతో మాట్లాడి అర్జీలు పెట్టిస్తున్న సిపిఎం నాయకులు

సమావేశంలో మాట్లాడుతున్న షేక్ జలీల్

'మతోన్మాద బిజెపిని ఓడించండి'

ప్రజాశక్తి-మంగళగిరి

రానున్న ఎన్నికల్లో మతోన్మాద బిజెపిని, రాష్ట్రంలో నియంత పాలన చేస్తున్నా జగన్మోహన్ రెడ్డిని ఓడించాలని నవ రంగ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు షేక్ జలీల్ పిలుపు నిచ్చారు. శనివారం మంగళగిరి ప్రెస్ క్లబ్లో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఉన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం దేశ వ్యాప్తంగా ముస్లింలు, క్రైస్తవులు పై దాడులు నిర్వహిస్తున్నారని విమర్శించారు.ఈ మేరకు పార్టీ మేనిఫెస్టోను విడుదల చేశారు. రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ముస్లింలకు, క్రైస్తవులకు అన్యాయం చేసిందని విమ ర్శించారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం దుర్మార్గమైన విధానాలు అవలం బిస్తున్నప్పటికీ వైసిపి ఎంపీలు పార్లమెంటులో బలపరుస్తున్నా రని విమర్శించారు. సమావేశంలో నవరంగ్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎల్ జై బాబు, ముస్లిం ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు షేక్ కమురుద్దీన్ పాల్గొన్నారు.

సికె హైస్కూలును పట్టించుకునే నాథుడే లేడు!

చింతక్రింది కనకయ్యకు ఎస్ ఎఫ్ఐ నివాళి

ప్రజాశక్తి-మంగళగిరి

చింతక్రింది కనకయ్య 73వ వర్ధంతి సందర్భంగా ఎస్ఎఫ్ఐ నాయకులు హైస్కూల్ ఆవరణ లోని కనకయ్య విగ్రహానికి పూలమాల వేసి శనివారం నివాళులు అర్పిం చారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఎం. బాలాజి మాట్లాడుతూ మంగళగిరిలో స్వాతంత్ర్యం రాక ముందు సి.కె హైస్కూలుని ఏర్పాటు చేసి వేలాది మంది చదువుకునేందుకు దోహదం చేశారని అన్నారు. అందువలన మంగళగిరి,పరిసర ప్రాంతాలలోని వేలాది మంది చదువు కుని అభివృద్ధికి తోడ్పడిందని కొనియ ాడారు. కనకయ్య హైస్కూలు ఎయిడెడ్ కావడం వలన ప్రభుత్వం అను సరిస్తున్న ఎయిడెడ్ వ్యతిరేక విధానాల వలన నేటి ప్రజాప్రతినిధులు కల్పిస్తున్న అవరోధాల వలన అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతోందని, సి కె విద్యా సంస్థలలో విద్యార్థుల సంఖ్య రోజు రోజుకి తగ్గుతోందని అన్నారు. అందుకు కారణం విద్య వ్యాపారంగా మారి విద్యా సంస్థల మధ్య పోటీ ఏర్పడడం, తరగతిగదుల్లో కొరవడిన శుభ్రత,బెంచ్లు,బ్లాక్ బోర్డులు, లైట్లు,ఫ్యాన్లు,

మరుగుదొడ్లు వంటి కనీస సౌకర్యాలు లేకపోవడమేనని అన్నారు. ఉపాధ్యాయుల కొరత కారణంగా సబ్జెక్టు టీచర్లు లేక పోవడం వలన విద్యార్థులు చేరడంలేదని అన్నారు.

ఉన్నత ఆశయాలతో నెలకొల్పిన ఈ విద్యా సంస్థను కాపాడు కోవాల్సిన అవసరం వుందని అన్నారు. సికె హైస్కూలును పట్టించుకునే నాథుడే లేడని, ఈ విద్యాసంస్థల ద్వారా ఎదిగిన నాయకులు, పై స్థాయిలో అధికారులు ఎంతోమంది వున్నా సమస్యలు తీర్చలేక పోవ డం శోచనీయమని అన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ పట్టణ అధ్యక్ష,కార్యదర్శులు రవితేజ,మున్నా నాయకులు రోఫా పాల్గొన్నారు.

'అగ్రికల్చర్ అసైన్డ్ ల్యాండ్లను గుర్తించాలి'

ప్రజాశక్తి-కొల్లిపర

అగ్రికల్చర్ అసైన్ ల్యాండ్స్ ను గుర్తించాలి

మండల పరిధిలోని గ్రామాల్లో 2003 సంవత్సరానికి ముందున్న అగ్రికల్చర్ అసైన్డ్ ల్యాండ్లను వీఆర్వోలు గుర్తించి రికార్డుల రూపంలో తమ దృష్టికి తీసుకురావాలని తహశీల్దార్ నాంచారయ్య ఆదేశించారు శనివారం మండల పరిషత్ కార్యాలయంలో విఆర్వోలు వి ఏవోలు సచివాలయ సర్వేలతో సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారులు ఎఫ్ఈఓఎల్ఆర్ , కౌలు రైతు కార్డులపై కూడా దృష్టి సారించాలన్నారు. రెండు మూడు రోజుల్లో అసైన్డ ల్యాండ్ కు సంబంధించిన పూర్తి స్థాయి రికార్డులను అందజేయాలని ఆదేశించారు. మండల సర్వేయర్ ప్రసాద్ విఆర్వోలు విఆర్వోలు సచివాలయ సర్వేలు పాల్గొన్నారు

రెడ్క్రాస్ ఆధ్వర్యంలో ప్రథమ చికిత్సపై శిక్షణ

ప్రజాశక్తి-మంగళగిరి

మంగళగిరి ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వారు శని వారం ఉదయం 9.00 గంటల నుండి సాయంత్రం 6.00 వరకు ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారికి తక్షణం చేయాల్సిన ప్రథమ చికిత్స పై శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. హార్ట్ ఎటాక్, బ్రైన్ స్ట్రోక్, యాక్సిడెంట్, పాము కాటు, కుక్క కాటు ఇలాంటివి సంభవించి నపుడు, డాక్టర్ వద్దకు తీసుకు వెళ్లే లోపల తక్షణం చేయాల్సిన ప్రథమ చికిత్సను ఆచరనాత్మక విధానంలో డాక్టర్ కెవి సాయి ప్రసాద్, డాక్టర్ గోలి రామ మోహన్ రావు, డాక్టర్ నందం రామా రావు, రెడ్ క్రాస్ రిసోర్స్ పర్సన్ షేక్ జానీ రసూల్ లు శిక్షణ ఇచ్చారు. మంగళగిరి పట్టణ చుట్టుప్రక్కల నుంచే కాక విజయవాడ, గుంటూరు, పాలకొల్లు, పర్చూరు లాంటి సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన 144 మంది అభ్యర్థులు శిక్షణ పొందారు.

కొండ ప్రాంత వాసులకు రిజిస్ట్రేషన్ సౌకర్యం!

ప్రజాశక్తి-తాడేపల్లి

చిరకాలంగా ఎదురు చూస్తున్న తాడేపల్లి కొండ ప్రాంత వాసులకు రిజిస్ట్రేషన్ సౌకర్యం ప్రభుత్వం కల్పించ నుందా! దీనికి అవుననే సమాధానం అధికారుల నుంచి వినిపిస్తోంది. తాడేపల్లి మున్సిపల్ జోనల్ కార్యాలయం నుంచి నెహ్రూ బొమ్మ సెంటర్, బోసుబొమ్మ సెంటర్, ఉండవల్లి సెంటర్ మీదుగా పోలకంపాడు, సంజీవనగర్, ముగ్గురోడ్డు, సలాం హోటల్ సెంటర్, వడ్డెర కాలనీ ప్రాంతాల్లో సుమారు రెండు వేల కుటుంబాలు కొండ ప్రాంతంలో నివశిస్తున్నాయి. ఇటీవల సచివాలయ సిబ్బంది ద్వారా సర్వే చేయించారు. ఇప్పటివరకు కొండ ప్రాంతం మొత్తం రెవెన్యూ రికార్డుల్లో 201 సర్వే నెంబర్ పేరు మీద ఉంది. దీన్ని పది జోన్లుగా విడగొట్టారు. విశ్వసనీయ సమాచారం ప్రకారం ఈ ప్రాంతంలోని నివాసం ఉంటున్న ఇళ్ల మొత్తానికి కొత్త సర్వే నెంబర్లు ఇవ్వనున్నట్లు తెలిసింది. ఎన్నో ఏళ్లుగా కొండ ప్రాంతంలో రిజిస్ట్రేషన్ లేక అమ్మకాలు, కొనుగోళ్లు నిలిచిపోయాయి. దీంతో శుభకార్యాలు, ఇతర అవసరాలు తీర్చుకోవడానికి ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటివరకు అమ్మకాలు, కొనుగోళ్లు మొత్తం స్టాంప్ పేపర్ల మీదే జరుగతున్నాయి.
ఉద్యోగస్తులు ఎవరైనా ఈ ప్రాంతంలో కొనుగోలు చేయాలంటే బ్యాంకు లోన్లు కోసం అవకాశం లేకుండా పోయింది. ఈ నేపథ్యంలో ఇటీవల తాడేపల్లి తహశీల్దార్ నాగిరెడ్డి వివిధ అధికారులతో సమావేశం నిర్వహించారు. త్వరలోనే తాడేపల్లి కొండ ప్రాంత ప్రజలకు రిజిస్ట్రేషన్ సౌకర్యం కల్పించడానికి అన్ని చర్యలు తీసుకుంటామని ప్రకటించారు. దీంతో కొండ ప్రాంతంలో నివశిస్తున్న వేలాది మంది కుటుంబాల్లో సంతోషం వెల్లివిరుస్తోంది. ఎన్నికలు ముందుకొస్తున్న నేపథ్యంలో అధికార పార్టీ తమ ఓటు బ్యాంకు నిలుపుకోవడానికి తప్పనిసరిగా తాడేపల్లి కొండ ప్రాంత ప్రజలకు రిజిస్ట్రేషన్ కల్పించే అవకాశం కనిపిస్తోంది. ఆ మేరకు జిల్లా ఉన్నతాధికారులకు కూడా స్థానిక అధికారులు ప్రతిపాదనలు పంపినట్లు తెలుస్తుంది. ఇప్పటికే కొండ ప్రాంతంలో విద్యుత్ సౌకర్యంతో పాటు మంచినీటి సరఫరా, సిమెంటు రోడ్లు, మౌలిక సదుపాయాలు కల్పించారు. ఎంతో కాలంగా రిజిస్ట్రేషన్ సౌకర్యం ఎదురుచూస్తున్న కొండ ప్రాంత ప్రజల కల త్వరలో నెరవేరే అవకాశం కనిపిస్తుంది.

రొనాల్డ్ రాస్కు నివాళి

ప్రజాశక్తి-కొల్లిపర

సర్ రోనాల్డ్ రాస్ చిత్రపటానికి పూలమాలలు వేసి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. అమృతలూరు శ్రావణ్ బాబు, జిల్లా మలేరియా అధికారి టి. సుబ్బరాయణం నివా ళులర్పించారు. ప్రపంచ దోమల దినోత్సవాన్ని పురస్కరించు కొని మండల కేంద్రమైన కొల్లిపర పాల ఉత్పత్తిదారుల కళ్యాణ మండపంలో శనివారం జరిగిన కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. శ్రావణ్ బాబు మాట్లాడుతూ దోమలపై పరి శోధనలు చేసి దోమ కాటు వలన మలేరియా వ్యాప్తి చెందుతుందని రొనాల్డ్ నిర్ధారించారని గుర్తుచేశారు. మలేరియా ఒకరి నుండి మరొకరికి వ్యాప్తి చెందుతుందని నాడు ఆగస్టు 20వ తేదీన నిర్ధారించటం వలన ఈ రోజుని ప్రపంచ దోమల దినోత్సవం గా జరుపుకుంటున్నామన్నారు . ఆదివారం జిల్లా వ్యాప్తంగా దోమ కాటు వలన వచ్చే వ్యాధుల గురించి ప్రజల్లో అవగాహన కల్పించేందుకు దోమల దినోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లా మలేరియా అధికారి టి సుబ్బరాయణం మాట్లాడుతూ దోమలు కుట్టకుండా పుట్టకుండా జాగ్రత్త వహిస్తే వ్యాధు లను నిర్మూలించవచ్చన్నారు. కార్యక్రమంలో ఏపీ వైద్య విధాన పరిషత్ బి సి హెచ్ ఎస్ డాక్టర్ హనుమంతరావు నేషనల్ హెల్త్ మిషన్ డిపిఎమ్ఓ డాక్టర్ చుక్కా మన్మోహన్ కొల్లిపరకమ్యూనిటీ హెల్త్ సెంటర్ సూపర్డెంట్ డాక్టర్ స్వరాజ్ లక్ష్మి జిల్లా పబ్లిక్ హెల్త్ ఆఫీసర్ కే శాంతకుమారి మలేరియా అసిస్టెంట్ అధికారులు డి రాజు నాయక్ వంగల పున్నారెడ్డి పాల్గొన్నారు.

జిఇసి లో సద్భావన దివస్

ప్రజాశక్తి-ప్రత్తిపాడు

మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా ప్రత్తిపాడు మండలంలోని గుంటూరు ఇంజనీరింగ్ కాలేజీ నందు హెల్ప్ ఫౌం డేషన్ సత్తెనపల్లి నెహ్రూ యువ కేంద్ర గుంటూరు ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కేరామకోటయ్య మాట్లాడుతూ మన దేశ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి పురస్కరించుకొని ప్రతి సంవత్సరం ఆగస్టు 20వ తేదీన సద్భావన దివాస్ జరుపుకుంటామని చెప్పారు. హెల్ప్ ఫౌండేషన్ వ్యవ స్థాపక అధ్యక్షులు కంచర్ల బుల్లి బాబు మాట్లాడారు. అనం తరం రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూల మాలవేసి నివాళు లర్పించారు. విద్యార్థుల చేత సద్భావన దివాస్ యొక్క ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం కళాశాల ఆవరణలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో కాలేజీ ఎన్ ఎస్ ఎస్ కోఆర్డినేటర్ సాయికృష్ణ అధ్యాపక బృందం పాల్గొన్నారు.

అనారోగ్య బాధితులకు ఆర్థిక సహాయం

ప్రజాశక్తి-మంగళగిరి

మంగళగిరి కొత్తపేటకు చెందిన జి గంగరాజు, టి ఈశ్వర రావు అనారోగ్యానికి గురయ్యారు. ఆర్థిక సహాయం చేయాలని ఎమ్మెల్యే ఆర్కే కు వినతిపత్రం అందజేశారు. స్పందించిన ఎమ్మెల్యే ఆర్కే శనివారం వైసీపీ నాయకులు చేత ఒక్కొక్కరికి పదివేల రూపాయలు చొప్పున అందజేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు మునగాల మల్లేశ్వరరావు, ఎం సుధారాణి, ఎండి ఫిరోజ్, ఎస్ సునీత తదితరులు పాల్గొన్నారు.

కిలారు అనురాధకు డాక్టరేట్

ప్రజాశక్తి-గుంటూరు

దాచేపల్లి మండలం, పెదగార్లపాడుకు చెందిన కిలారు అనురాధకు ఆచార్య నాగార్జునా యూనివర్సిటీ డాక్టరేట్ ప్రదానం చేసినట్లు రీసెర్చ్ సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ పి.కిరణ్మయి తెలిపారు. అనురాధ 'గుంటూరు జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో మహిళలపై హింస- ఎ స్టడీ' అనే అంశంపై పరిశోధన చేశారు. ఆమెకు రీసెర్చ్ డైరెక్టర్ ఆచార్య వి.వెంకటేశ్వర్లు గైడ్‌గా వ్యవహరించారు. ప్రస్తుతం ఆమె జిఎంసి పరిధిలో వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ సెక్రెటరీగా పనిచేస్తున్నారు. అనురాధకు డాక్టరేట్ రావటం పట్ల పలువురు అభినందనలు తెలియజేస్తున్నారు.

అనురాధకు డాక్టరేట్ ప్రదానం చేస్తున్న వెంకటేశ్వర్లు

నృత్యాలు ప్రదర్శిస్తున్న కళాశాల విద్యార్థులు

ఘనంగా అభ్యుదయ కాలేజిలో ఫ్రెషర్స్‌డే వేడుకలు

ప్రజాశక్తి-గుంటూరు

అభ్యుదయ మహిళా జూనియర్ కాలేజి విద్యార్థుల ఫ్రెషర్స్‌డే వేడుకలు స్థానిక రింగురోడ్డులోని సూర్యదేవర కళ్యాణ మండపంలో ఘనంగా నిర్వహించారు. కళాశాల డైరెక్టర్ బిఎస్ఆర్‌కె ప్రసాద్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ప్రతి విద్యార్థి భవిష్యత్ ప్రణాళికలు సమర్థవంతంగా నిర్దేశించుకొని, వాటి సాధనకు పట్టుదలతో కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో బి.రోహిణీదేవి, దీప్తి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

ఎఫెక్ట్రానిక్స్ కంపెనీతో వర్సిటీ ఎంఒయు

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ఆచార్య నాగార్జున విశ్వ విద్యాలయములోని డాక్టర్ వైఎస్ఆర్ ఇంజనీరింగ్ కళశాల ఆధ్వర్యంలో ప్రముఖ సంస్థ ఎఫెక్ట్రానిక్స్ కంపెనీతో ఆచార్య నాగార్జున యూనిర్శిటీ అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. శనివారం విశ్వవిద్యాయంలో విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య పి. రాజశేఖర్ సమక్షంలో ఆ సంస్థ ప్రతినిధులు దాసరి రామకృష్ణ విశ్వ విద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య బి.కరుణ ఒప్పంద పత్రాలను మార్చుకున్నారు. కార్యక్రమంలో విశ్వవిద్యాలయ రెక్టార్ ఆచార్య పి.వరప్రసాద మూర్తి, ప్రాచార్యులు ఆచార్య కె.గంగాధర్, పి.సిద్దయ్య, ఆచార్య ఈదర శ్రీనివాసరెడ్డి, ఇంజినీరింగ్ విద్యా అధ్యాపకులు డాక్టర్ బాలాజీ, డాక్టర్ తిరుమలరావు, డాక్టర్ నాగ కిషోర్, డాక్టర్ గోపి కృష్ణ గోపి తదితరులు పాల్గొన్నారు.

గిడుగు రామ్మూర్తి పంతులు జయంతి సందర్భంగా వర్సిటీలో

23న అధికార బాషా వారోత్సవాలు ప్రారంభం

ప్రజాశక్తి- ఎఎన్‌యు

ఆగస్టు 23న గిడుగు రామమూర్తి పంతులు జయంతిని పురస్కరించుకొని అధికార భాషా దినోత్సవ వారోత్సవాల ప్రారంభ కార్యక్రమాన్ని 23వ తేదీన ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో నిర్వహించ నున్నారు. శనివారం విశ్వ విద్యాలయ తెలుగు విభాగాధిపతి ఆచార్య. ఇ. మాధవి, ఆచార్య కృష్ణారావు ఈ విషయాన్ని తెలిపారు. ఈ సందర్భముగా విశ్వవిద్యాలయంలోని తెలుగు, ప్రాచ్య భాషా విభాగం వారు విశ్వవిద్యాలయ విద్యార్థులకు కొన్ని సాహితీ అంశాలలో పోటీలను నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా తొలి రోజు శనివారం నాడు తెలుగు భాషా వైభవం అంశం మీద కవితల పోటీ, తెలుగు పద్య పఠనం, ముచ్చటగా మూడు నిమిషాలు అనే అంశాలపై పోటీలను నిర్వహించారు.విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య పి. రాజశేఖర్ మాట్లాడుతూ తెలుగు భాష వైభవం నేటి విద్యార్థులు తెలుసుకోవాలని ,విశ్వవిద్యాలయ విద్యార్థులు ఈ సాహితీ అంశాలలో అవగాహన కలిగి ఉండి ఈ పోటీలలో పాల్గొనాలని విద్యార్థులకు సూచించారు.విశ్వ విద్యాలయ రెక్టార్ ఆచార్య పి.వరప్రసాద మూర్తి మాట్లాడుతూ తెలుగు భాష, తెలుగు సాహిత్యంకు సంబంధించిన పలు అంశాలలో సోమ, మంగళవారాలలో కూడా పలు పోటీలను నిర్వహిస్తున్నామని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

డిగ్రీతోపాటు ఉద్యోగాల కల్పనే ధ్యేయం

- రాష్ట్ర కళాశాల విద్య కమిషనర్ డాక్టర్ పోలా భాస్కర్

ప్రజాశక్తి-గుంటూరు

విద్యార్థులకు కళాశాల విద్యతోపాటు, ఉపాధి అవకాశాలను కల్పించడం ద్వారా నిరుద్యోగం నిర్మూలనకు రాష్ట్ర కళాశాల విద్యాశాఖ కషి చేస్తున్నదని కళాశాల విద్య కమిషనర్ డాక్టర్ పోలా భాస్కర్ అన్నారు.శనివారం స్థానిక ప్రభుత్వ మహిళా కళాశాల (స్వయం ప్రతిపత్తి)లో రాష్ట్ర కమిషనరేట్ ఆఫ్ కాలేజీ ఎడ్యుకేషన్, సొసైటీఫర్ జవహర్ నాలెడ్జ్ సెంటర్ సంయుక్త ఆధ్వర్యంలో 2022 -23 సంవత్సరంలో గుంటూరు, ప్రకాశం, నెల్లూరు జిల్లాల 21 ప్రభుత్వ కళాశాలల్లో డిగ్రీ ఉత్తీర్ణులైన విద్యార్థులకు 'మహా జాబ్ మేళా' నిర్వహించారు.ఈ సందర్భంగా జరిగిన అవగాహన సభలో పోలా భాస్కర్ మాట్లాడుతూకళాశాల విద్య ఒక ప్రత్యేక దృక్పధంతో పనిచేస్తుందని, ఉపాధినిచ్చే కోర్సులతో డిగ్రీలో చేరిన ప్రతి విద్యార్థి చదువు ముగిసేలోపు ఉద్యోగ సాధనకు కావాల్సిన అన్ని రకాల శిక్షణ తీసుకొని ప్రభుత్వం నిర్వహించే జాబ్ మేళాల ద్వారా ఉద్యోగాలు పొంది స్థిరపడాలని కోరారు. కళాశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో విద్యార్థులు బోధనతో పాటు వారు జీవితంలో ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు లైఫ్ స్కిల్స్ సాఫ్ట్ స్కిల్స్ వంటి ఎనిమిది అంశాలలో శిక్షణ ఇస్తున్నామన్నారు. ప్రత్యేక కరిక్యులం ద్వారా ఇప్పటికే ప్రభుత్వ కళాశాలల అధ్యాపకులకు శిక్షణ ఇప్పించామన్నారు. డిగ్రీ కళాశాలల ప్రిన్సిపాళ్ళు, అధ్యాపకులు విశాల దృక్పథంతో, సామాజిక బాధ్యతతో విధులు నిర్వహించాలని సూచించారు. ఇప్పటికీకే 50 పేరున్న కంపెనీలతో ఒప్పందం కుదుర్చుకొని ప్రతి ఏటా 20 నుండి 25 వేలమందికి ఉద్యోగాల కల్పన చేస్తున్నామన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.రమా జోస్న కుమారి సభకు అధ్యక్షత వహించగా కార్యక్రమంలో కళాశాల విద్య అకాడమిక్ గైడింగ్ ఆఫీసర్ డాక్టర్ తులసి మస్తానమ్మ, రాష్ట్ర జవహర్ నాలెడ్జ్ సెంటర్ చీఫ్ కోఆర్డినేటర్ డాక్టర్ రామ్‌గోపాల్, కమిషనరేట్ కార్యాలయ ప్లేస్మెంట్ ఆఫీసర్ సుధాథర్, కళాశాల జెకెసి కోఆర్డినేటర్ డాక్టర్ అపర్ణ సీతారాం తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న పోలా భాస్కర్

లింగ నిర్ధారణ పరీక్షలు చేయడం చట్టారీత్యా నేరం

అతిక్రమిస్తే కఠిన చర్యలు : డాక్టర్ జి.శోభారాణి

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

లింగ నిర్ధారణ పరీక్షలు చేయడం చట్టారీత్యా నేరమని అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ జి.శోభారాణి హెచ్చరించారు. స్థానిక జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో శనివారం జిల్లా స్థాయి అడ్వైజరీ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన డాక్టర్ జి.శోభారాణి మాట్లాడుతూ జిల్లాలో కొత్తగా 2 స్కాన్ సెంటర్‌లు, ఇతరాలు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి అనుమతులు మంజూరు చేయటం జరుగుతుందన్నారు. జిల్లాలో లింగ నిర్ధారణ చట్టం 1994 ను సమర్థ వంతంగా అమలు చేయాలని ఈ చట్టం పరిధిని ఎవరైనా అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. జిల్లాలో ఇప్పటివరకు 151 ప్రైవేటు మరియు ప్రభుత్వ ఆసుపత్రులు లింగ నిర్ధారణ చట్టము పరిధి కింద అనుమతులు ఇవ్వబడ్డాయని అను మతులు పొందిన వారు కూడా చట్టం ప్రకారం అన్ని రిజిస్టర్లు తప్పనిసరిగా స్కానింగ్ సెంటర్ లో ఉంచాలన్నారు. సమావేశంలో కమిటీ సభ్యులు డాక్టర్ ఎం వసంత కిరణ్, రెడ్ క్రాస్ సొసైటీ,డాక్టర్ బి గీతాంజలి, నోడల్ ఆఫీసర్ డాక్టర్ హను మానాయక్, డిఐహెచ్‌ఎస్ డాక్టర్ పివి రంగారావు, డాక్టర్ జి గిరిరాజు, డాక్టర్ ఏ శోభారాణి,శ్రామిక మహిళ సమన్వయ కమిటీ జిల్లా కన్వినర్ డి. శివకుమారి కె. సాంబ శివరావు, షైక్ ఖాజావలీ పాల్గొన్నారు.

కమిటీ సభ్యులతో మాట్లాడుతున్న డాక్టర్ జి.శోభారాణ

పక్కా ఈ హెచ్ ఎస్ అమలు

ప్రైవేట్ ఆసుపత్రులను ఆశ్రయించవద్దు

సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

ప్రభుత్వ ఆసుపత్రికి ఉద్యోగ విరమణ చేసిన ఉద్యోగులకు, పెన్షన్ దారులకు, ప్రస్తుతం పని చేస్తున్న ఉద్యోగులకు ఆరోగ్య సంరక్షణ పధకాన్ని పకడ్బాందిగా అమలు చేయనున్నట్లు ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్ ప్రకటించారు. శనివారం రిటైర్డ్, పెన్షన్ దారులకు అందుతున్న సేవల గురించి అయిదో నెంబర్ ఒ పి ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మీడియా తో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వ ఆసుపత్రులను బలోపేతం చేస్తున్నారు. ఎప్పటికప్పుడు అవసరమైన మందులను, పరికరాలను అందు బాటులో ఉంచుతున్నామన్నారు. ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్ పక్కాగా అమలు జరిగే విధంగా ప్రణాళికలను సిద్ధం చేస్తున్నామని ప్రతి ఒక్కరూ ప్రభుత్వ ఆస్పత్రికి రావాలని, ప్రైవేటు ఆస్పత్రులను ఆశ్రయించవద్దని కోరారు. ఆసుపత్రి లో అన్నీ సదుపాయాలు ఉన్నా యన్నారు. గుండె ఆపరేషన్ లు జరుగు తున్నాయని, యం ఆర్ ఐ, సిటీ స్కాన్ మిషన్ అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమం లో సివిల్ సర్జన్ ఆర్ యం ఒ డాక్టర్ సతీష్ కుమార్, నర్సింగ్ సూపరింటెండెంట్ ఆశా సజని పాల్గొన్నారు.

వైసిపిలో కొనసాగుతున్న విభేధాలు

వీక్షణం

గుంటూరు జిల్లా వైసిపి నాయకుల మధ్య విబేధాలు మరింత ముదిరాయి. మూడు రోజుల క్రితం జరిగిన నగర పాలకసంస్థ కౌన్సిల్ సమావేశం ఇందుకు వేదికగా మారింది. మేయర్ కావటి మనోహర్ నాయుడును లక్ష్యంగా చేసుకుని ఎమ్మెల్యే ముస్తాఫా, ఆయన వర్గానికి చెందిన కార్పొరేటర్లు విమర్శలు గుప్పించారు. తనకు వ్యతిరేకంగా మేయర్ కావటి పావులు కదుపుతున్నారని ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే వచ్చే ఎన్నికలల్లో తనకు తీవ్ర నష్టం జరుగుతుందని ముస్తాఫా భావిస్తున్నారు. అంతేగాక తన నియోజకవర్గం పరిధిలో అభివృద్ధి పనులు జరగకుండా కావటి అడ్డుపడుతున్నారని ముస్తాఫా బహిరంగంగా ఆరోపణలు చేశారు. కాంట్రాక్టర్లను టెండర్లు వేయనీయకుండా, వేసినా పనులు సాగకుండా అడ్డుకుంటున్నట్టు తీవ్ర ఆరోపణలు చేశారు. గతంలో ముస్తాఫా పనులు కాంట్రాక్టు పనులు చేసే వారు. కావటి మేయర్ అయిన తరువాత వచ్చిన విబేధాలతో ముస్తాఫా కాంట్రాక్టు పనులు ఉపసంహరించుకున్నారు. అయినా ఇతరులతోకూడా పనులు జరగకుండా అడ్డుకుంటున్నారని ముస్తాఫా ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మూడు నెలల క్రితం జరిగిన కౌన్సిల్ సమావేశంలో మేయర్‌పై విమర్శలు చేసిన ముస్తాఫా ఈ సారి దాడి పెంచారు. మొత్తంగా గుంటూరు నగరంలో పార్టీ రెండుగా చీలిపోయింది. మొత్తం కార్పొరేటర్లలో మేయర్ అనుకూల వ్యతిరేక వర్గాలు బహిరంగంగా తమ కార్యకలాపాలు కొనసాగిస్తున్నాయి. మేయర్‌కు ప్రస్తుతం ఎమ్మెల్సీ అప్పిరెడ్డి, ఎమ్మెల్యే మద్దాలి గిరి ప్రధాన మద్ధతు దారులుగా ఉన్నారు. మేయర్‌పై ముస్తాఫా తీవ్ర ఆరోపణలు చేస్తున్నా కౌన్సిల్ హాలులోనే ఉన్న ఎమ్మెల్యే మద్దాలి గిరి నోరుపెదపలేదు. ఎటూ వైపు మాట్లాడకుండా తటస్థంగా ఉండిపోయారు. వివాదాన్ని తగ్గించే ప్రయత్నం కూడా చేయలేదు. ముస్తాఫాకు మంత్రి అంబటి రాంబాబు, ఎమ్మెల్సీ చంద్రగిరి ఏసు రత్నం, డిప్యూటీమేయర్ డైమండ్ బాబు కీలక మద్ధతు దారులుగాఉన్నారు. ముస్తాఫాను నియంత్రించడానికి మేయర్ ఒకరిద్దరు కార్పొరేటర్లు ప్రయత్నించారే కాని ముఖ్య నాయకులు ఎవ్వరూ జోక్యం చేసుకోలేదు. గుంటూరులో అప్పిరెడ్డి, ఆయన వ్యతిరేకవర్గం చుట్టూ అధికార పార్టీ రాజకీయం నడుస్తోంది. ఇటీవల మిర్చియార్డు పాలకవర్గం ఎంపికపై అంబటి,అప్పిరెడ్డి మధ్య విబేదాలు పొడచూపాయి. అంబటి నేరుగా సిఎం జగన్‌తో చర్చించి నిమ్మకాయల రాజ్‌నారాయణకు మిర్చియార్డు చైర్మన్ ఇవ్వాలని ఒప్పించారు. కొంత జాప్యం జరిగినా నిమ్మకాయల నియామకాన్ని అప్పిరెడ్డి నిలుపుదల చేయలేకపోయారని పార్టీలోని ఒక వర్గం సంతోషపడుతోంది. అయితే అప్పిరెడ్డి కూడా తనకు అనుకూలమైన వారిని వైస్‌చైర్మన్, డైరక్టర్లుగా నియమించుకోవడంలో సఫలీకృతులయ్యారు. మేయర్‌కు వ్యతిరేకంగా పలు మార్లు కార్పొరేటర్లు అంతర్గత సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఈ పరిణామాలను పార్టీ అధిష్టానం నిశితంగా గమనిస్తుందని త్వరలో ముఖ్య నాయకులతో భేటి జరిగే అవకాశం ఉందని పార్టీ సీనియర్ నాయకుడొకరు చెప్పారు.

(ఎవిడి శర్మ)